తిరుమల శ్రీవారి ఆశ్శీస్సులతో శ్రీవారి చెల్లెలు గంగమ్మతల్లి జాతర బ్రహ్మోత్సవాలు : భూమన

విశాలాంధ్ర - తిరుపతి : తిరుమల శ్రీవారి ఆశ్శీస్సులతో అంగరంగ వైభోగంగా, ఎవరూ వూహించని విధంగా శ్రీవారి చెల్లెలు గంగమ్మతల్లి జాతర బ్రహ్మోత్సవాలు నిర్వహణ ఉంటుం దని స్థానిక శాసన సభ్యులు భూమన కరుణాకర రెడ్డి అన్నారు. సోమవారం తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ పున: ప్రతిష్ట శ్రీకారం మహా కుంభాభిషేకం కార్యక్రమంలో స్థానిక శాసన సభ్యులు, మేయర్ శిరీషా , ఉప మేయర్ భూమన అభినయ రెడ్డి మహా కుంభాభిషేకము సందర్భ ంగా మొదటి రోజు పాల్గొన్నారు. అందరూ కుటుంబ సమేతంగా వచ్చి మహా కుంభాభిషేకము సంబంధించిన ప్రధాన కలశము మహాకాళి మహాలక్ష్మి మహా సరస్వతి దేవత ఆవాహనము, స్వర్ణ యంత్రమును వారి చేతుల మీదుగా ఆలయ ఆలయ ప్రదర్శనం నిర్వహణతో 70 మంది వేద పండితులచే ఈ మహా కుంభాభిషేకము కార్యక్రమము ప్రారంభించారు. ఈ సందర్భంగా శాసన సభ్యులు మాట్లాడుతూ గత వేయి సంవత్సరాల క్రితం తిరుమల శ్రీవారి ప్రథమ శిష్యుడు అనంత ఆల్వార్ అమృత హస్తాలతో శ్రీవారి చెల్లెలు తాతయ్య గుంట గంగమ్మ తల్లి ఆలయ పున: ప్రతిష్ట జరిగిందని , నేడు మరోమారు వారి వంశస్థులు 22 వ తరం కస్తూరి రంగన్, వేద పండితులు యాగ నిర్వహణ కు శ్రీకారం చుట్టారని అన్నారు. ఈ ఏడాది ఈ మాసంలో 9 వ తేది నుండి 16 వతేది వరకు జరిగే తాతయ్య గుంట గంగమ్మ తల్లి జాతర బ్రహ్మోత్సవాలు శ్రీవారి ఆశ్శీస్సులతో అంగరంగ వైభవంగా నిర్వహించ నున్నామని అన్నారు. అనంతరం గంగమ్మ తల్లి జాతర బ్రహ్మోత్సవాల ప్రాముఖ్యత తెలిపే ప్రచార వాహనా లను ప్రారంభించారు. దేశంలోనే మొదటి గ్రామ దేవత తాతయ్య గుంట గంగమ్మ తల్లి వైభవా న్ని జగ మంతా చాటుదామని అన్నారు.క్రేడాయ్ , తిరుపతి చైర్మన్ శ్రీనివాసులు, ప్రెసిడెంట్ రామప్ర సాద్ , ట్రెజరర్, సభ్యు లు కలసి గంగమ్మ జాతర నిర్వహణకు తమవంతుగా రూ. 10 లక్షల చెక్కు ను స్థానిక శాసన సభ్యుల అందించారు. ఆలయ ఛైర్మన్ కట్టా గోపి యాదవ్ ,ఆలయ కార్యనిర్వహణాధికారి యం. ముని కృష్ణయ్య , ధర్మకర్తల మండలి సభ్యులు టి. వెంకటేశ్వర రావు, టి.రమణమ్మ, పి. ధన శేఖర్, వి. కృష్ణమ్మ, యం. భారతి, ఆలయ అర్చకులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై 'యుద్ధం ఎస్పీ చే గోడ పత్రిక ఆవిష్కరణ

- ఆన్లైన్ మోసాలను, సైబర్ క్రైమ్స్ పై సరైన అవగాహనతో నివారణ ఎస్.పి.పరమేశ్వర రెడ్డి



విశాలాంధ్ర - తిరుపతి : జిల్లా వినియోగదారుల సమాచార కేంద్ర ఆధ్వర్యంలో ప్రచురించిన సైబర్ నేరాలపై 'యుద్ధం' అవగాహనతో సైబర్ క్రైమ్స్ నివారణ, అనే గోడపత్రికను తిరుపతి జిల్లా ఎస్పీ పరమేశ్వర రెడ్డి చే సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ చేతిలో సెల్ఫోన్లో తెలియని నెంబర్ నొక్కినా, వాట్సాప్ లో ప్రముఖ కంపెనీలు స్పెషల్ లక్కీడిప్ లు, లాటరీలు, బెట్టింగ్, యువతను ఉద్యోగ, వ్యాపార ప్రకటనలతోను, ఫేస్ బుక్ పరిచయంతోను చాలా మంది లక్షలాది రూపాయలు మోసపోవడం జరుగుతుందన్నారు. మన సెల్ నెంబర్ తెలుసుకొని మన డేటా తెలుసుకొని బ్యాంక్ అకౌంట్లలో మొత్తం మనకు తెలియకుండానే చోరీ కావడం, ఎలాంటి హామీలు లేకుండా రుణాలతో ఋణ యాప్ల ద్వారా తీసుకున్న ఋణాలకు అధికమొత్తం వసూళ్లకు ఆయా సంస్థలు నానా మానసిక, ఆర్థిక హింస లకు గురిచేయడం వారి బాధలను భరించలేక గౌరవ మర్యాదలకు ఆత్మహత్యలు చేసుకున్న సందర్భాలున్నాయి అనేకమ న్నారు. ఈ ఆన్లైన్ మోసాలను నియంత్రించాలంటే, ఈ మోసాలపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగివుండాలని, జిల్లా వినియోగదారుల సమాచార కేంద్రం చేస్తున్న కృషిని అభినందిం చారు.జిల్లా వినియోగదారుల సంఘం అధ్యక్షులు రాజారెడ్డి మాట్లాడుతూ నిరంతరం జరుగుతున్న మోసాలకు చాలా మంది బాధితులుగా ఉన్నారన్నారు . ఈ మోసాలపై అవగాహన కల్పించాలని, విస్తృతంగా ప్రచారం చేయాలనే ఉద్దేశముతో ఈ గోడపత్రికతో పాటు కరపత్రాలు ముద్రించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అనంతరం విశ్వం విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ విశ్వచందన్ రెడ్డి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో వాటిపై ప్రతి ఒక్కరికి అవగాహన ఎంతైనా అవసరమని ప్రధానంగా యువతీ యువకులు విద్యార్థిని విద్యార్థులు సైబర్ నేరాలపై అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. భవిష్యత్తులో సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వినియోగదారు సంగం కార్యదర్శి శ్రీనివాసులు, డాఎం స్వరాజ్యలక్ష్మి, జి.శివశంకర్ రెడ్డి, దేవేంద్ర, బాలాజి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మిక దినోత్సవ వేడుకలు



విశాలాంధ్ర - నాయుడుపేట: నాయుడుపేట పట్టణంలో సోమవారం కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భం గా లారీ వర్కర్స్ యూనియన్ కార్యాలయం వద్ద యూనియన్ గౌరవ అధ్యక్షులు ఆమవరపు రఘురామయ్య సిఐటియు జెండా ఎగరవేసి వందన సమర్పణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా పోరాడి తమ సమస్యలను పరిష్కరిం చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జోగి నారాయణ,కార్యదర్శి బాబు, ట్రెజరర్ లేడి వాహన బాబు, ఉపాధ్యక్షులు దాసు,104 యూని యన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆమవరపు వాసు,నాయకులు హంస ప్రభాకర్,పి రమణయ్య,షేక్ గౌస్ బాషా,సంక్రాంతి వెంకటేశ్వర్లు,మంగళ పూరి వెంకటేశ్వర్లు,దేవరాజ్, యాసిడ్ రాజా,రవి,హంస వాసు,భాస్కర్, చలపతి తదితరులు పాల్గొన్నారు.

పోలేరమ్మ ఆర్చి వద్ద చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర -వెంకటగిరి: వెంకటగిరి ఫ్రెండ్స్ సోషల్ సర్వీస్ సొసైటీ తరపున, పోలేరమ్మ ఆర్చ్ సెంటర్లో చల్లని నీటి చలివేంద్రం ప్రముఖ వైద్యులు శ్రీ డాక్టర్ కళాధర్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమం జరిపిన మిత్ర బృందాన్ని పలువురు భినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏదో ఒక సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా కార్మికుల దినోత్సవం

- కార్మికుల సేవలకు సన్మానం



విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : పట్టణంలోని బాబు అగ్రహారం వద్ద ఉషోదయఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్మికులదినో త్సవం ను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భ%శీ% గా కేక్ కటింగ్ చేసి కార్మిక సోదరులను సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు. కష్టాన్ని నమ్ముకుని బ్రతుకుతున్న కార్మికులకు వందనం చేస్తూ కార్మికదినోత్సవశుభాకాంక్షలుతెలియజేసి కార్మికులకు స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా చక్రాల ఉష మాట్లాడుతూ కుల, మత, ప్రాంత, దేశాలకు అతీతంగా... ప్రపంచ వ్యాప్తంగా... సమాజం కోసం శ్రమశక్తిని ధారపోసే కార్మిక, శ్రామిక, కర్షక సోదరురసోదరీ మణులు ఒక్కరోజు పని చేయకపోతే మనకు రోజు గడవదంటూ వారి సేవలు అమోగమంటూ దేశానికి వెన్నుముక రైతు అయితే ఈ కర్షక కార్మికుల శ్రమజీవులు దేశానికి కుడి భుజం వంటి వారని వారు లేని జీవితం లేదని ఈ సందర్భంగా వారి సేవలకు వారిని గౌరవించడం మన బాధ్యత అంటూ వారిని వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను సత్కరించడం సంతో షంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా ఈ శ్రమజీవులు రోజంతా కష్టపడి సంపాదించిన సంపాదనని సద్వినియోగం చేసుకుంటూ కుటుంబానికి వెచ్చించాలని చెడు వ్యసనాలకి మధ్యా నికి బానిస కాకూడదని మీ ఆరోగ్యం చూసుకుంటూ అందరూ సంతోషంగా ఉండాలని కోరుకు న్నారు. ఈ కార్యక్రమంలో చక్రాల మహేష్ నవభారత యువజన సంఘం అధ్యక్షులు గరికపాటి రమేష్ బాబు, జి.వి.అమర్నాథ్, పుణ్యం ఢిల్లీ కుమార్, సారధి, లోకేష్, చెంచయ్యచారి , రాజా ,నాయుడు, ఏకాంబరం, వెంకటపతి, చంద్రశేఖర్, గోపాల్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

సురుటపల్లి ఆలయంలో ఘనంగా రుద్రహోమం పూజలు

భక్తులతో కిటకిటలాడిన పల్లికొండేశ్వర స్వామి ఆలయం

విశాలాంధ్ర- సత్యవేడు: సత్యవేడు నియోజకవర్గం నాగలాపురం మండలం సురుటుపల్లి గ్రామంలో ప్రదోష క్షేత్రంగా వేలు గొందుతున్న శ్రీపల్లికొండేశ్వర స్వామి ఆలయంలో సోమవారం రుద్ర హోమ పూజలు ఘనంగా జరిగింది.ప్రతి సోమవారం ఈ ఆలయంలో రుద్రహోమ పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది.అయితే సోమవారం నుంచి నిర్వహిస్తున్న రుద్ర హోమ పూజలతో పాటు గణపతి హోమం కూడా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగానే రుద్రహోమం పూజకు తమిళనాడు సుధూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు పెద్ద ఎత్తున తరలి రావడం జరిగింది.ఈ నేపథ్యంలో ఆలయ అర్చకులు రుద్రమూర్తి ఆధ్వర్యంలో రుద్ర హోమం నిర్వహించారు. అనంతరం యాగశాల నందు ఏర్పాటు చేసిన కలశములతో స్వయంభు శ్రీవాల్మీకేశ్వర స్వామి వారికి అభిషేకం చేసి వివిధ పుష్పాలతో అలంకరించి తదుపరి దూపదీప నైవేద్యములు సమర్పించారు. సురుటుపల్లి ఆలయ చైర్మన్ ఏవీఎం బాలాజీ రెడ్డి రుద్ర హోమ పూజలను పర్యవేక్షించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.రుద్ర హోమ పూజలకు చెన్నై-ఆవడికి చెందిన సతీష్ కుమార్,కోయంబత్తూరుకి చెందిన సంగీత్ ఇళ యప్పన్, సదాశివాపురంకి చెందిన వెంకటేశులు,వేణుగోపాల్,పిచ్చటూరుకి చెందిన సుమంత్, చెన్నైకి చెందిన సుబ్రహ్మణ్యం రాజు, ఊత్తుకోటకి చెందిన హరిత రెడ్డి,పుత్తూరుకి చెందిన వంశీ కృష్ణ మరియు గాయత్రీ తదితరులు కుటుంబ సమేతముగా పాల్గొన్నారు.వీరందరికీ ఆలయ చైర్మన్ బాలాజీ రెడ్డి తీర్థ ప్రసాదాలను అందించారు.

జాతీయ అంతర్జాతీయ స్థాయికి ఎదగడానికే సిఎం కప్ క్రీడలు

- ఏపీ సీఎం కప్ టోర్నమెంట్ 2023 ను డిక్లరేషన్ తో ప్రారంభించిన క్రీడా శాఖ ఆర్. కే రోజా

విశాలాంధ్ర- తిరుపతి : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఏపీ సిఎం కప్ టోర్నమెంట్ ఫైనల్స్ను తిరుపతి జిల్లాలో జరపడం ఎంతో సంతోషిస్తున్నామని క్రీడా, యువజన సర్వీసుల శాఖ మంత్రి ఆర్ కే రోజా అన్నారు.సోమవారం సాయంత్రం స్థానిక ఎస్వీ యూనివర్సిటీ స్టేడియం నందు 2023 సంవత్సరానికి గాను ఆంధ్ర ప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ వారి ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి ఏ.పి సి.ఎం కప్ టోర్నమెంట్ను 1 మే 2023 నుండి 05 మే2023 వరకు తిరుపతిలో పురుషులు మరియు మహిళల కొరకు 14 విభాగాలలో నిర్వహిస్తున్న నేపథ్యంలో మంత్రి శ్రీమతి ఆర్ కె. రోజా ,శ్యాప్ చైర్మన్ సిద్ధార్థ రెడ్డి, ప్రధాన కార్యదర్శి, యువజన సర్వీసులు శ్రీమతి వాణీ మోహన్, జిల్లా కలెక్టర్ కే వెంకట రమణ రెడ్డి, శ్యాప్ విసి అండ్ ఎండీ హర్ష వర్ధన్, శ్యాప్ డైరెక్టర్ల తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి రాష్ట్ర స్థాయి సిఎం కప్ పోటీలను ఘనంగా ప్రారంభించారు.అనంతపురం జిల్లా మొదలు 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకా రులు మార్చ్ ఫాస్ట్ నిర్వహించగా మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్ర క్రీడా చరిత్ర లో ఇంత పెద్ద ఎత్తున క్రీడా కార్యక్రమం ఏర్పాటు చేయ దం జరగలేదని, ఇది గొప్ప కార్యక్రమం అన్నారు. సుమారు 4900 మంది మహిళా, పురుష క్రీడాకారులు పాల్గొంటున్నారని అన్నారు.తిరుమల శ్రీవారి పాదాల చెంత క్రీడలు నిర్వహించడం ఎంతో సంతోషం అన్నారు. మనం క్రీడలలో పాల్గొనడం గెలిచేందుకు పోటీ పడాలని, మెడల్ సాధించలేక పోయినా నిరాశ చెందాల్సిన పనిలేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ, సహకారం అందిస్తుం దని, వారు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి క్రీడాకారులు గా ఎదుగుటకు తోడ్పాటు ఉంటుందని అన్నారు. క్రీడలలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలిపి ఏపీ సిఎం కప్ 2023 డిక్లరేషన్ తో క్రీడలను ప్రారంభించారు.శ్యాప్ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి మాట్లాడుతూ 13 ఉమ్మడి జిల్లాల క్రీడాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని, సిఎం గారి ప్రోత్సహం తో సంక్రాంతి సంబ రాలు, క్రీడా సంబరాలు తదితర క్రీడా కార్యక్రమాలు నిర్వహించి ప్రైజ్ మనీ అందించామని అన్నారు. సిఎం కప్ గత ఎనిమిది నెలలుగా ఏర్పాటు చేయాలనుకున్నామని, నేడు మంత్రి రోజా చొరవతో నేడు ఇది సాకారం అయిందని అన్నారు. సిఎం గారి తర్వాత, రోజా గారిని ఆదర్శంగా తీసుకుని ఎదగాలని, వారు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని ఈ రోజు మంత్రిగా యువజన సర్వీసులు, పర్యాటక, క్రీడా శాఖ లతో పాటు వివిధ సమావేశాల్లో పాల్గొంటూ, ప్రజల్లో మమేకం అయి నిరంతరం శ్రమిస్తున్నారు అని అన్నారు. జీవితం చాలా చిన్నదని, సంతోషంగా ఉండాలని, స్నేహితులతో సంతో షంగా గడపాలని ఈ టోర్నమెంట్ లో పాల్గొనే అందరు క్రీడాకారులకు ఆల్ ది బెస్ట్ తెలిపారు.ఈ సమావే శంలో స్మార్ట్ సిటీ జిఎం చంద్రమౌళి, ఎస్.ఈ ఆర్డబ్ల్యూఎస్ విజయకుమార్, సిఈఓ సేట్విన్ మురళి కృష్ణ రెడ్డి, పిడి డి ఆర్ డి ఏ జ్యోతి, చీఫ్ కోచ్ సయ్యద్ హుస్సేన్, డిఎంహెచ్ఓ శ్రీహరి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి బాల కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలు తక్షణమే పరిష్కరించండి: కలెక్టర్



విశాలాంధ్ర -చిత్తూరు: స్పందన అర్జీలను తక్షణమే ష్కారంకల్పిం చడం అత్యంత కీలకమని జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నా రు..సోమవారం జిల్లా సచివాలయపు లోని సమావేశ మందిరం లోనందుజిల్లాకలెక్టర్,జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీని వాసులు,డి ఆర్ ఓ ఎన్.రాజశేఖర్ తో కలిసి వివిధ శాఖల జిల్లాస్థాయి అధికారులతో జిల్లా కేంద్రంలో మరియుతహసీల్దార్ల లు, ఎంపీడీఓ లను వీడియోకాన్ఫరెన్స్ ద్వారాసమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్పందన కార్యక్రమం నకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నదన్నా రు .అర్జీలు రీఓపెన్ కాకుండా నాణ్యత తో ఎండార్స్మెంట్ ఇవ్వాలనన్నారు. శాఖల లో అర్జీలను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని, నాణ్యమైనపరిష్కారం అందించి గ్రీవెన్స్ ను సకాలం లో పరిష్కరించేలా చూడాలనన్నారు. మే 9 నుండి జగనన్నకు చెబుదాం అనే కార్యక్రమంలోలి భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డాష్ బోర్డు నుంచి మాట్లాడతారని, ప్రభుత్వం స్పందనకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న క్రమంలో పరిష్కారమయ్యే ప్రతి గ్రీవెన్స్ ని ఖచ్చితంగా పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణకు జిల్లా అధికారులంతా సన్నద్ధంకావా లన్నారు.అధికారులంతా స్పందన గ్రీవెన్స్ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టి పని చేయాలని ఆదేశిం చారు. స్పందన అర్జీల పరిష్కారానికి అవసరమైన శిక్షణ నిమిత్తం త్వరలో వర్క్ షాప్ నిర్వహణ చేయనున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈఓప్రభాకర్ రెడ్డి,ఇరిగేషన్,పి ఆర్ ఎస్ ఈ లు విజయ్ కుమార్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, హౌసింగ్ పీడీ పద్మనాభం, ఆర్టీసీ ఆర్ఎం జితేంద్రనాథ్ రెడ్డి, డిఆర్డిఏ,డ్వామా, ఐసిడిఎస్ పీడీలు తులసి,గంగా భవాని, నాగ శైలజ,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళీ కృష్ణ,సీపీఓ ఉమా దేవి,డిపిఓ లక్ష్మి, ట్రాన్స్కో ఈఈ హరి,డిఎస్ఓశంకర్,జిల్లా రవాణా శాఖ అధికారి నిరంజన్ రెడ్డి,ఇతరసంబంధిత శాఖల అధి కారులుపాల్గొన్నారు.

ఎన్సిఆర్సి రాష్ట్ర కోఆర్డినేటర్గా బాలాజీ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా దామా విజయ్ కుమార్

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి : జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ రాష్ట్ర రాష్ట్ర కోఆర్డినేటర్ గా బాలాజీ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా దామా విజయ్ కుమార్ ని నియమించారు. సోమవారం విశాఖపట్నం జిల్లా పరిషత్ ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ ప్రధాన న్యాయమూర్తి సూర్య భాస్కరం, ఉమ్మడి హైకోర్టు విశ్రాంతి న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్, ఎన్ సి ఆర్ సి చైర్మన్ నాగేశ్వరరావు, స్టేట్ చైర్మన్ బల్లా శ్రీనివాసులు, చేతుల మీదుగా నియమక పత్రం అందుకున్నారు. జాతీయ వినియోగదారుల హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా తనదైన శైలిలో విస్తృతంగా పని చేస్తున్న సంగతి మనకు తెలిసిందే. రాష్ట్రంలో కూడా ఎన్సీఆర్సి వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తుందని చేసేందుకు ఎన్ సి ఆర్ సి ముందుంటుందని చైర్మన్ నాగేశ్వరరావు అన్నారు. ఈ కమిటీలో కీలకమైన రాష్ట్ర కోఆర్డినేటర్, జాయింట్ సెక్రెటరీ బాధ్యతలను గ్రూపులైన బాలాజీ రెడ్డి విజయ్ కుమార్ ను ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సి ఆర్ సి స్టేట్ వైస్ చైర్మన్ కోటేశ్వరబాబు, నేషనల్ కన్స్యూమర్ రేట్స్ కమిషన్ ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ చైర్మన్ మహిళా విభాగం బండారు సుచరిత,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి , స్టేట్ అబ్జర్వర్ వెంకటేష్,మరియు ఎన్.సి.ఆర్.సి రాష్ట్ర టీం పాల్గొన్నారు.



సమస్యల సాధనకు కార్మికులు ఐక్యం కావాలి

-వడ్లతాంగళి బాలాజీ ప్రసాద్ రెడ్డి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: సమస్యల సాధనకు కార్మికులు ఐక్యం కావాలని ఏపీ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్లతాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి అన్నారు. శ్రీకాళహస్తి ఏపీసీడ్స్ కార్యాలయ ఆవరణలో సోమవారం మే డే వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి హాజరయ్యారు. ఈయన కార్మిక జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వడ్ల తాంగల్ బాలాజీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికులందరూ ఏకతాటిపై వచ్చి కార్మికుల దినోత్సవం సంతోషంగా జరుపుకో వడం ఆనందంగా ఉందన్నారు. రెక్కాడితే గాని డొక్కాడని కార్మికులకు నిత్యావసర సరుకుల ధరలు అంబరాన్ని అంటిన యాజమాన్యం మాత్రం చాలీచాలని జీతాలు ఇచ్చి సరిపెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు తమ హక్కుల సాధనకు యాజమాన్యంతో కలిసికట్టుగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎన్ టీయూసీ నేత ఈశ్వరరెడ్డి, గౌరవ సలహాదారు మునెయ్య, కార్యదర్శి గురవయ్య, కె.బాబు, మోహన్ రెడ్డి, చెంగల్రాయరెడ్డి ,సుధాకర్ రెడ్డి, మహిళా కార్మికులు వరలక్ష్మి, రాధా, చంద్రమ్మ, రమణమ్మ, కుమార్, ముని కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

కలవగుంట భరత్ రెడ్డికి సేవారత్న జాతీయ అవార్డు

విశాలాంధ్ర -తొట్టంబేడు: ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డికి జాతీయ స్థాయి సేవారత్న అవార్డు ప్రదానం చేశారు. విశాఖ పట్నం నగరంలోని జిల్లా పరిషత్ భవనంలో ఆదివారం వరాహ వేంకటేశ్వర ఎడ్యుకేషన్, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ వారు సంయుక్తంగా వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన ప్రముఖులకు 2023వ సంవత్సరానికి సంబంధించి జాతీయ స్థాయి అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం రాంబట్లపల్లెకు చెందిన ప్రముఖ సంఘ సేవకు లు, యువనేత కలవగుంట భరత్ రెడ్డికి ఈ అవార్డు అందజేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ చంద్రకుమార్ చేతుల మీదుగా కలవగుంట భరత్ రెడ్డి ఈ సేవారత్న అవార్డు అందుకు న్నారు. కలవగుంట భరత్ రెడ్డి ఎంతో చిన్నవయసులోనే అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. శ్రీకాళహస్తి, తొట్టంబేడు మండలాల్లో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చదువు కోవడానికి అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ప్రతి యేటా విద్యా సామాగ్రి అందజేయడంతో పాటు పేద పిల్లలకు ఆర్థిక చేయూత ఇస్తున్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులకు పరీక్షా సామాగ్రి కూడా అందజేస్తున్నారు. తొట్టంబేడు మండలంలో కొంతమంది వృద్ధులకు సొంత సొమ్ముతో ఫించన్లు అందచేస్తూ అందరి అభిమానం చూరగొంటున్నారు. ఇక జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత కలవగుంట భరత్ రెడ్డి తన సేవా కార్యక్రమాలను మరింత విస్తరింప చేశారు. ఈ సేవలను గుర్తించిన వరాహ వేంకటేశ్వర ఎడ్యుకేషన్, ఎన్ సీఆర్ సీ వారు సంయుక్తంగా కలవగుంట భరత్ రెడ్డిని సేవారత్న అవార్డుకు ఎంపిక చేసి విశాఖలో ప్రదానం చేశారు. సేవారత్న అవార్డును అందుకున్న కలవగుంట భరత్ రెడ్డిని నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను ఆంధ్రప్రదేశ్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్య భాస్కరం, ఎన్ సీఆర్ సీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంవీఎల్ నాగేశ్వరరావు, ఏపీ రాష్ట్ర చైర్మన్ బల్లా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. జాతీయ స్థాయి సేవారత్న అవార్డుఅందుకున్న కలవగుంట భరత్ రెడ్డిని పలువురు అభినందించడంతో పాటు శుభాకాంక్షలు తెలియచేశారు.

అంగరంగ వైభవముగా వీరబ్రహ్మేంద్ర స్వాములవారి గ్రామోత్సవం



విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేటలోని రోడ్లో ఉన్న శ్రీ విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం లో భాగంగా ,శనివారం ఉదయం గణపతి హోమం పూజలు చేశారు, సాయంత్రం ప్రదర్శన హోమం అనంతరం స్వామి వార్ల విగ్రహాలకు అభిషేకం చేశారు, అలాగే ప్రతిష్ట చేయను న్న విగ్రహాల గ్రామోత్సవాన్ని అంగరంగ వైభవముగా నిర్వహించారు, ఈ కార్యక్రమాన్ని చిట్టేటి పెరుమాళ్ అధ్వర్యం లో నిర్వహిస్తున్నారు, విగ్రహ విరాళ దాతలు వేనాటి సురేష్, వేనాటి సతీష్ రెడ్డి ఇక్కడ జరుగుతున్నా పూజల్లో పాల్గొనడం జరిగింది, కమిటీ సభ్యులు నారాయణ స్వామి,నూలేటి రమణయ్య,మోదుగుల రమణయ్య, సుబ్రహ్మణ్యం యాదవ్,సోమిశెట్టి వెంకటసుబ్బయ్య శెట్టి,గిరి ఆచారి,చిట్టేటి రామదాస్ ,చిట్టేటి గజేంద్ర సహాయ సహకారాలు అందజేస్తున్నారు.

సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందించాలి

విశాలాంధ్ర -చిల్లకూరు: తాహశీల్దారు అజ్మతుల్లాఖాన్ సోమవారం మండలకేంద్రం చిల్లకూరు లోని 1,2 సచివాలయాలను అకస్మికంగా తనిఖీ చేసారు. ప్రియతమ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థ ను రూపొందించారని , సచివాలయ సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబా టులో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించేం దుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో కృషి చేయాలని సూచించారు. రోజూ సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు గ్రీవెన్సు కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతినెల చివరి వారంలో నిర్వహించే పౌరహక్కుల దినోత్సవం లో ప్రభుత్వ సిబ్బంది తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. హాజరు కానివారిపై కఠిన చర్యలు తీసుకుం టామని హెచ్చరించారు. ఈ అకస్మిక తనిఖీ లో విఆర్వో గిద్దలూరు రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



వెంకటగిరి చంద్రబాబు పర్యటన వాయిదా

విశాలాంధ్ర - వెంకటగిరి: ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు శ్రీ.నారా చంద్రబాబు నాయుడు మే 2,3,4 తేదీల్లో జరగాల్సిన తిరుపతి జిల్లా "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమ పర్యటన... రాష్ట్రంలో కురుస్తున్న వర్షాల ప్రభావం వల్ల వాయిదా పడినట్లు... తెలుగుదేశం పార్టీ తిరుపతి జిల్లా పార్లమెంటు అధ్యక్షులు జి.నరసింహ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. లిమే 4న సూళ్లూరుపేట నియోజకవర్గం, 5న గూడూరు నియోజకవర్గం, 6న తేదీన వెంకటగిరి నియోజక వర్గంలో "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటారని జి.నరసింహ యాదవ్ ఆ ప్రకటనలో తెలిపారు.

ఉత్తమ పంచాయతీలకు సర్టిఫికెట్ ప్రధానం

విశాలాంధ్ర - వెంకటగిరి: జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవ సందర్భంగా ఉత్తమ గ్రామ పంచాయితీ క్రింద జిల్లా స్థాయి లో జరిగిన కార్యక్రమములో జంగాలపల్లి గ్రామ పంచాయతీ కి గౌరవ సర్పంచ్ మరియు పంచాయితీ కార్యదర్శి ని కలెక్టర్ మరియు డిపిఓ పంచాయితీ అవార్డ్ తో సన్మానించారు అదేవిధంగా మిగిలిన వెంకటగిరి మండలములో ఎంపీపీ గారి అధ్యక్షతన ఉత్తమ పంచాయతీ లు కుర్జాగుంట, యాతలూరు మరియు చింతగుంట గ్రామ పంచాయతీలకు సర్టిఫికెట్ ప్రధానం చేయడమైనది.

3న లయన్స్ క్లబ్ ప్రారంభం: ఆదిశేషా రెడ్డి

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట లో ఈ నెల 3 వతేదీన లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ అనే క్లబ్ ను ప్రారంభిస్తున్నట్లు క్లబ్ చార్టెడ్ ప్రెసిడెంట్ ఆదిశ షా రెడ్డి ప్రకటించారు, ఈ సందర్భముగా సోమవారం స్థానిక శేష సాయి కల్యాణమండపం లో జరిగిన విలేకర్ల సమావేశం లో ఆదిశేషా రెడ్డి మాట్లాడు తూ సేవే పరమావధిగా పెట్టుకొని లయన్స్ క్లబ్ ఆఫ్ సూళ్లూరుపేట షార్ ను ప్రారంభిస్తున్నట్లు ,ఈ క్లబ్ ద్వారా ప్రధానముగా అంధత్వ నివారణ ,డయాబి టీస్ నిర్మూలనకు , క్యాన్సర్ నివారణకు పోరాటం చేయనున్నట్లు,అలాగే పేదల ఆకలి తీర్చడానికి , పర్యావరణ పరిరక్షణకోసం ,రక్తదాన శిబిరాలు, దివ్యంగులకు చేయూత వంటి కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు,ఎవరైనా దాతలు ముందుకు వచ్చి వారు చేయదలిచిన సమాజ సేవలో మావంతు సహాయ సహకారాన్ని కూడా అందజేయడం జరుగుతుందని , అంతర్జాతీయంగా గుర్తింపు ఉన్న లయన్స్ క్లబ్ ద్వారా సూళ్లూరుపేటకు కూడా షార్ తరహాలో సేవా కార్యక్రమాలలో అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావాలనే లక్ష్యం తో పనిచేయనున్నట్లు ఆదిశేషా రెడ్డి తెలియజేసారు,ఈ సమావేశం లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు దువ్వూరు సుబ్రహ్మణ్యం రెడ్డి(బుల్లి రెడ్డి) అప్పారావు, రాధాకృష్ణ రావు, సుదర్శన్ రావు, రఘురామి రెడ్డి, ఆదినారాయణ రెడ్డి,సుంకర హరీష్,తదితరులు పాల్గొన్నారు.

మహిళా పోలీస్ ను దూషించిన వ్యక్తిపై కేసు నమోదు

విశాలాంధ్ర-పెద్దవంజాణి: మండలంలోని వీరప్పల్లి సచివాలయ మహిళా పోలీస్ ను కులం పేరుతో దూషించి అసభ్యకర పదజాలం ఉపయోగించారని మహిళా పోలీస్ కేశవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సోమవారం ఏ ఎస్ ఐ చంద్రబాబు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన వివరాలు మేరకు కెళవాతి గ్రామానికి చెందిన ఎర్రబెల్లి శ్రీనివాసులు మూడు నెలల క్రితం సచివాల యంలో అసభ్య పదజాలంతో దూషించాడని ఆ విషయం అప్పుడే స్థానిక నాయకులకు తెలియ జేయగా ఇరువురితో మాట్లాడి శ్రీనివాసులను మర్యాదగా నడుచుకోవాలని స్థానిక నాయకులు ఆయనకు సూచించారు.అయితే కొన్ని రోజుల తర్వాత కేసవి సచివాలయంలో విధులు నిర్వహిస్తుం డగా శ్రీనివాసులు అడ్డుగా వచ్చి ఆసభ్య పదజాలంతో దూషించాడని నీకు ఇష్టం వచ్చినవారికి చెప్పుకో అని అన్నాడని బాధితురాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసింది ఈ విషయమై కేసు నమోదు చేసినట్లు పెద్దవంజాణి ఏఎస్ఐ చంద్రబాబు తెలిపారు.

శ్రమదోపిడీ నిరసిస్తూ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే మేడే

మేడే దినోత్సవ వేడుకల్లో సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రెడ్డి

విశాలాంధ్ర- సత్యవేడు: శ్రమ దోపిడీని నిరసిస్తూ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే మేడే అని సత్యవేడు సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం రెడ్డి చెప్పారు.సోమవారం సత్యవేడు పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో జరిగిన మేడే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్జీవో భవనంలో జరిగిన మేడే కార్యక్రమంలో ఎస్సై పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ 18వ శతాబ్దంలోని కార్మికుల సంక్షేమం కోసం కారల్ మార్క్స్ పోరాట బాట పట్టారన్నారు.గతంలో కొన్ని దేశాల్లో కార్మికుల చేత 18 గంటల పాటు పనులు చేయించుకోవడం జరిగిందన్నారు.ఈ వెట్టి చాకిరిని నిరసిస్తూ చికాగో హే మార్కెట్లో కార్మికులు భారీ ప్రదర్శనకు దిగడంతో అప్పుడే మేడేకు బీజం పడిందన్నారు.ఈ నేపథ్యంలోనే 1884లో శ్రమ దోపిడీని నిరసిస్తూ కార్మికులు ఆందోళనకు దిగినట్టు ఆయన గుర్తు చేశారు.ఇందులో భాగంగానే భారతదేశంలోనూ 1923 నుంచి తొలిసారిగా మేడేను పాటిస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు.ఈ క్రమంలో 1920లో ట్రేడ్ యూనియన్ ఏర్పాటుతో కార్మిక వర్గాల్లో చైతన్యం మొదలైంది అన్నారు.అయితే కార్మికులు వారికున్న హక్కులతో పాటు బాధ్యతలు కూడా గుర్తించాలన్నారు.సిఐటియు జిల్లా నాయకులు అరుణాచలం మాట్లాడుతూ పోరా టాల ద్వారా కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతుందన్నారు.అయితే ప్రస్తుతం కార్మికుల హక్కుల ను ప్రభుత్వం కాలరాస్తున్నట్టు ఆయన ఆరోపించారు.అంతకుమునుపు సిఐటియు డివిజన్ కార్యదర్శి రమేష్ ఆధ్వర్యంలో ఆర్టీసీ బస్టాండ్,పోస్ట్ ఆఫీస్,శ్రీకాళహస్తి బస్టాప్,ఎంపీడీవో కార్యాలయము తదితర ప్రాంతాల్లో కార్మిక నాయకులతో కలిసి జెండాను ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో నరసప్ప ఆటో యూనియన్ నాయకులు పన్నీరు,పలని,షణ్ముగం శ్రీ సదవాలమ్మ ఆటో యూనియన్ నాయకులు హరి వెంకటేశు, లోకనాథం,గ్రీన్ అంబాసిడర్ కార్మికులు మునుస్వామి, శేఖర్, చంద్రబాబు,కుమార్, అంగనవాడి నాయకులు ఇంద్ర,భువన, చందామరాయి,మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కార్మికుల దినోత్సవం వేడుకలు

విశాలాంధ్ర - దొరవారిసత్రం: అంతర్జాతీయ కార్మికుల దినోత్సవం సందర్భంగా సోమవారం సిఐటియు యూనియన్ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు ఘనంగా కార్మికుల దినోత్సవ వేడుకలను దొరవారిసత్రం మండల కేంద్రంలో జరుపుకున్నారు. ఈ సందర్భ ంగా ముందుగా అంగన్వాడి యూనియన్ జిల్లా ఉప కార్యదర్శి సూళ్లూరుపేట ప్రాజెక్ట్ సెక్రటరీ హైమావతి సిఐటియు జెండాను ఎగరవేసి జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్మికుల అందరము ఐక్యంగా ఉండి కార్మికుల హక్కులను దక్కించుకోవాలన్నారు. అంతేకాకుండా పలు సమస్యలు కూడా ఐక్యంగా అందరం కలిసికట్టుగా పోరాడి పరిష్కరించుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కార్మికుల కష్టాలను గుర్తించి కార్మికులకు తగు న్యాయం చేయాలని పని ఒత్తిడి లను తగ్గించాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ లీడర్స్ సుమతి, కవిత, మంగమ్మ, మరియు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఎస్,ఎమ్,ఆర్,పి,ఎస్ కన్వీనర్గా నాగేంద్ర

విశాలాంధ్ర - దొరవారిసత్రం: నూతనంగా ఏర్పాటు చేసిన తిరుపతి జిల్లా సమైక్య మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిలో తిరుపతి జిల్లాకు కన్వీనర్గా ఆత్మకూరు నాగేంద్రను నియమిం చినట్లుగా ఎస్ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర వ్యవస్థాప కులు మరియు అధ్యక్షులు మాసారం గోపాల్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా కన్వీనర్ గా ఎంపికైన ఆత్మకూరు నాగేంద్ర మాట్లాడు తూ ఇంత పెద్ద బాధ్యత నాపై ఉంచి అప్పగించినందుకు కృతజ్ఞతలు తెలియజే సుకుంటున్నానని అన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ మాదిగులకు విద్య, ఉద్యోగం, ఉపాధి రంగాలలో వెనుకబడి ఉన్న వారికి అండగా ఉంటానని తెలియజేశారు. ఆత్మకూరు నాగేంద్ర ను ఎస్ ఎం ఆర్ పి ఎస్ కు జిల్లా కన్వీనర్ గా ఎంపికైన సందర్భంగా దొరవారిసత్రం మండల ఎస్ ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు అభిమానులు అభినందనలు తెలియజేశారు.

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే నేటి దుస్థితికి కారణం

మే డే స్పూర్తితో కార్మిక ,ఉద్యోగ హక్కుల కోసం పోరాడుదాం

- టి.జనార్ధన్..సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి

విశాలాంధ్ర - పుంగనూరు: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యం వల్లనే నేడు దేశంలో నిరుద్యోగం ,ధరల పెరుగుదల ఉద్యోగ కార్మికుల హక్కులు కాలరాయడం, ప్రశ్నించే వారిని అక్రమం గా అరెస్టు చేయించడం పరిపాటైపోయిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టీ. జనార్ధన్ పేర్కొన్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం అయిన137వ మేడే సందర్భంగా పుంగనూ రు గోకుల్ క్రాస్ వద్ద అరుణ పతాకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ విదేశాల నుండి నల్లధనం తీసుకుని వచ్చి దేశం లోని ప్రతి వ్యక్తి అకౌంట్లో ? 15 లక్షలు జమ చేస్తామని చేసిన వాగ్దానం బూటకమైం దన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు, ధరల తగ్గింపు, అవినీతి రహిత పాలన కేవలం ఉత్తర ప్రగల్భాలుగా మారాయనిఅన్నారు. రైతాంగం సంవత్సరం రోజులు ఉద్య మించి 700 మంది ప్రాణ త్యాగం చేస్తే తప్ప మూడు నల్ల చట్టాలు రద్దు కాబడలేదని పేర్కొ న్నారు. అశేష త్యాగాలు, ఉద్యమాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు గా కుదించి వేశారని తద్వారా కార్మిక హక్కులు కాల రాస్తున్నారని తెలిపారు. ఎనిమిది గంటల పని దినంతో ఎందరో కార్మికుల రక్తంతో పునీతమైన ఎర్రజెండా నాయకత్వం లో మిలిటెంట్ ఉద్యమా లకు సన్నద్ధం కావాలని పిలుపిచ్చారు.ఐటీ రంగంలో సైతం నేడు 12 నుండి 13 గంటలు ఉద్యోగస్తుల చేత పని చేయించుకుంటున్నారని అంతర్జాతీయంగా జరుగుతున్న ఈ దోపిడి అరిక ట్టాల్సిన అవసరం యువతపై ఉందని తెలిపారు. రాష్ట్రంలో కాంట్రాక్టు ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని, జాబ్ క్యాలెండర్ ను ప్రతి సంవత్సరం విడుదల చేస్తామని చెప్పిన మాటల సైతం పట్టి మాటలేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి సి.శ్రీ రాములు, హమాలి యూనియన్ నేత వెంకటేష్ , అయ్యప్ప ,మంజునాథ్, భాష, రామనాథం, గంగాధర్ ,సూరి ,రమణ, రాజేంద్ర, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేడేని పురస్కరించుకుని అన్నదానం నిర్వహించారు ..అలాగే కేక్ కటింగ్ చేసుకుని సంబరాలు జరుపుకున్నారు.

కార్మికులు కట్టిన రూ.3280 కోట్లు ఏమయ్యాయి సిఎం జగన్..?

- రాష్ట్ర యువ నాయకుడు రామచంద్ర యాదవ్

విశాలాంధ్ర - పుంగనూరు : నాలుగేళ్లుగా రాష్ట్రంలోని 22 లక్షల మంది రిజిస్టర్డ్ భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వానికి చెల్లించిన రూ. 3200 కోట్లు ఏమయ్యాయి సీఎం జగన్ రెడ్డి కార్మికులకు చెప్పాల్సిన అవసరం ఉందని సోమవారం నాడు ప్రపంచ కార్మిక దినోత్సవం సంద ర్భంగా రాష్ట్ర యువ నాయకుడు, ప్రముఖ వ్యాపారవేత్త బోడే రామ చంద్ర యాదవ్ కార్మికుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను తీవ్రంగా విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు ప్రతి సంవత్సరం ప్రభుత్వానికి సెస్ రూపంలో రూ.800 కోట్లు చొప్పున నాలుగేళ్ల రూ.3200 చెల్లించగా ఆ నిధులు కార్మికుల కోసం ఒక్క పైసా కూడా ఖర్చు చేయలేదు. కార్మికులు చెల్లించిన ఆ నిధులు ఏమయ్యాయో, ఎందుకు ఖర్చు పెట్టారు ఎలాంటి సమాచారం తెలియడం లేదు. కార్మికులు, వారి కుటుంబాల సంక్షేమం కోసం ఖర్చు చేయాల్సిన నిధులు పక్కదారి పట్టినట్లు అనుమానంగా ఉంది. వైసిపి పాలనలో సీఎం జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాలను ఇబ్బందులు పెట్టగా చివరకు కార్మికులను కూడా వదలకుండా వారి సంక్షేమాన్ని విస్మరించి, వారు చెల్లించిన నిధులు కూడా పక్కదారి మళ్లించడం హేయమైన చర్య. కార్మికుల హక్కులు, చట్టాలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైంది. కార్మికులకు కనీస వేతనాలు, పనిగంటల తగ్గింపు, పిఎఫ్, ఈఎస్ఐ, పనిబారం తగ్గించి కనీస వేతనాలు ఇవ్వడంతోపాటు వారి సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి కేంద్రీక రించాలని డిమాండ్ చేస్తున్నా. ఇప్పటికైనా సీఎం జగన్మోహన్ రెడ్డి కార్మికులకు సంబంధించిన నిధులతో బాటు ప్రభుత్వ నిధులు జత చేసి వారి సంక్షేమం అభివృద్ధి కోసమే ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు రాష్ట్రంలో ఉన్న కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు కార్మికుల హక్కుల కోసం కార్మికులు ఉద్యమిస్తే నా వంతు మద్దతు తెలుపుతానని తెలియజేశారు.

కల్పవృక్ష వాహనంపై కోనేటిరాయుడు

విశాలాంధ్ర- గంగవరం: మండలంలో కీలపట్లలో వెలసిన కోనేటిరాయ స్వామి వారి ఆలయంలో టీటీడీ వారు నిర్వహిస్తున్న వార్షికోత్సవ భాగంగా సోమవారం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణ స్వామి కల్ప వృక్ష వాహనంలో కొలువుతీరి కీలపట్ల గ్రామంలో పురావీదూలాగుండా పర్యటించారు. భక్తులు అడుగడుగునా స్వామి అమ్మవారిని దర్శించుకుని కొబ్బరికాయలు కొట్టి హారతి సమర్పించి ముక్కులు చెల్లించుకున్నారు.

ఎమ్మెల్యే చే దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర -చిత్తూరు: కార్మిక దినోత్సవ సందర్భంగా చిత్తూరు నగరంలో కార్మికులకు చిత్తూరు ఎమ్మెల్యే శ్రీనివాసులు దుస్తులు చేశారు. నగరంలో వివిధ రంగాలు చెందిన కార్మికులకు ఎమ్మెల్యే దుస్తులను పంపిణీ చేసి కార్మికుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ ఆముద ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన కార్మికులు పాల్గొన్నారు.

జగనాసుర నీకు అంతం తప్పదు : భీమినేని చిట్టిబాబు

విశాలాంధ్ర - గంగాధర్ నెల్లూరు : జగనాసుర నీకు అంతం తప్పదు అని నీ పోలీస్ బలగాలతో ఉద్యమాన్ని అడ్డుకోలేరని నియోజకవర్గ సమన్వయకర్త భీమినేని చిట్టి బాబు నాయుడు అన్నారు తెలుగుదేశం కార్యకర్త లు నాయకులపై వైసిపి చేస్తున్న దాడులు కేసులు కు నిరస నగా సోమవారం నాడు మండలంలోని అన్నా క్యాంటీన్ వద్ద సమన్వయకర్త ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమాన్ని అడ్డుకోవడానికి పోలీసులు భారీగా మోహరిం చారు దీంతో పోలీసు లకు టిడిపి నాయకులకు తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది పోలీసులు చర్యలకు నిరసనగా బస్టాండ్ కూడలిలో వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో చిట్టి బాబు నాయు డుని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు సమాచారం అందుకున్న టిడిపి నాయకులు కార్యకర్తలు చిత్తూరు తాలూకా పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకొని నిరసన చేయ డంతో ఎట్టకేలకు ఆయనను విడుదల చేశారు తరువాత ఆయన విలేకరుల సమావేశంలో మాట్లా డుతూ ఈ వైసీపీ అరాచకాలు ఇంకా ఎన్నో రోజులు సాగవని ప్రజలు తిరగబడి వీళ్లను తరిమికొ డతారని ఆ రోజులు దగ్గర్లోనే ఉన్నాయని అప్పుడు వీళ్ళని కాపాడడం ఎవరి తరము కాదని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

జెఇఇలో సీట్ సాధించిన విద్యార్ధికి అభినందనలు

విశాలాంధ్ర - వి. కోట: నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లో సీటు సాధించిన మండల పరిధి, లోని పెద్ద భరిణేపల్లి పంచాయితీ జంగం గురువేపల్లి గ్రామానికి చెందిన ఆర్. రమేష్ బాబు కుమారుడు రోహిత్‌ను పెద్ద భరిణేపల్లి పంచాయతీ సర్పంచ్ శ్రీనివాసులు అభినందించారు. మారుమూల ప్రాంతంలో పుట్టి ఉన్నత చదువుల పై ఉన్న పట్టుదలతో జేఇఇ మెయిన్స్ లో అల్ ఇండియా 7520వ ర్యాంక్ సాధించి దేశంలోని ప్రతిష్టాత్మక విద్యాసంస్థ అయిన నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్‌టెక్నాలజీలోసీట్ సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థి కుటుంబీకులనూ అభినందించారు.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి

విశాలాంధ్ర-పెద్దపంజాణి: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని సీఐటీయూ కార్మిక సంఘం యూని యన్ నాయకులు అన్నారు. పెద్దపంజాణి మండల కేంద్రంలో సీఐటీయూ కార్మిక సంఘం ఆధ్వ ర్యంలో అంగన్వాడి వర్కర్స్,ఆటో,హమాలి,వివిధ కార్మిక నాయకులు పాల్గొన్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా మండ లంలో సీఐటీయూ అంగన్వాడీ వర్కర్స్ యూని యన్ నాయకులు పద్మావతి, ఆటో యూనియన్ నాయకులు తిప్పన్న ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ నినా దాలు చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు శివన్న, రెడ్డప్ప,వెం కటేష్, మానవహక్కులనాయకులు రవికుమార్, పార్థసారథి, మోహన్‌బాబు,శ్రీనివాసులు అంగన్వాడి వర్కర్స్ ,ఎల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

కార్మిక హక్కులకు తూట్లు పొడుస్తున్న

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పండి

- సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి ఎస్ .నాగరాజు

చిత్తూరులో ఘనంగా మేడే వేడుకలు

విశాలాంధ్ర- చిత్తూరు: కార్మికుల హక్కులు చట్టాలకు తూట్లు పొడుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తను గుణపాఠం చెప్పాలని చిత్తూరు జిల్లా సిపిఐ కార్యదర్శి నాగరాజు పిలుపునిచ్చారు. సోమవారం కార్మికుల దినోత్సవమైన మేడే ఉత్సవాన్ని చిత్తూరు నగరంలో సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎర్రజెండాలు ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ముందుగా నగరంలోని దర్గా చౌక్ లోని భారత రాజ్యాంగాన్ని కార్మిక చట్టాలను హక్కులను రచించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నాయకులు పూలహారం వేసి ఘన నివాళులర్పించారు మే డే సందర్భంగా చిత్తూరు నగరంలో ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రభుత్వ ఆసుపత్రిలో, చిత్తూరు మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో, చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పారిశుద్ధ విభాగంలో, హై రోడ్లో సిమెంట్ స్టీల్ హా మాలి కార్మికులు ఒక శ్రామికుడు పడుతున్న భారాన్ని పూస గుచ్చినట్టు చిత్రాలతో వేసి ప్రజలను ఆకట్టుకు న్నారు , ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో, అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ ఆధ్వర్యంలో ,నగరంలోని వామన, భగత్ సింగ్, సుందరయ్య వీధి, ఎంజీఆర్ ఆటో స్టాండ్ , న్యూ ట్రైన్ ఆటో స్టాండ్ , ఫీడ్ హామలి కార్మికులు జెండా ను ఆవిష్కరించి అన్నదాన కార్యక్రమం చేపట్టారు, జనరల్ హమాలి కార్మికులు, మార్కెట్ చౌక్ లో భవన నిర్మాణ కార్మికులు అధ్వర్యంలో ఎర్రజెండా జెండాలను ఆవిష్కరించారు . ఈ సందర్భంగా సిపిఎం నేత నాగరాజు మాట్లాడుతూ కార్మికుల శక్తిని హరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడానికి ప్రతి కార్మికుడు కృషి చేయాలి అన్నారు. తమ న్యాయమైన హక్కులు చట్టాల కోసం అన్ని వర్గాల చెందిన కార్మికులు ఐక్యతతో పోరాడా లన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ, మహిళా నాయకులు గోపీనాథ్, మనీ, సత్యమూర్తి, ఆర్ ముఖం రెడ్డి,దాసరి చంద్ర , జయలక్ష్మి, విజయ గౌరి, రమాదేవి ,జమీలబి , ఏఐటీయూసీ అనుబంధ సంఘాల నాయకులు మెడికల్ బాలరాజు నాయుడు , వెంకటేష్ , బిందు సిస్టర్, జై చంద్ర, ఆర్టీసీ రాధాకృష్ణ, మనీ, దేవరా జులు, సిమెంటు స్టీలు నాయకులు ప్రేమ్ రాజ్ ,రమేష్, గణేష్ మనవాళ్లన్, ఆర్టిస్టు ముత్తు, అంగన్వాడి ప్రభావతి అరుణ, కృష్ణా, చంద్ర, రఘు, కృష్ణమూర్తి, రవి, సుగుణ, రమణి, శంకర్, చిరంజీవి వినాయక, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

పలమనేరులో: స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మున్సి పాలిటీ కార్యాలయం వద్ద మేడే వేడుకల సందర్భంగా జెండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గం కార్యదర్శి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. పలమనేరులో ఇండ్లు పెరుగుతు న్నాయి కానీ వర్కర్స్ ను పెంచడంలో ప్రభుత్వం విఫలమైంది. అదేవిధంగా కౌన్సిలర్లు వార్డు మెంబర్లకు మున్సిపాలిటీ వర్గాలని అప్పగిస్తున్నారు ఇది మంచి పద్ధతి కాదు. ఎందుకంటే ప్రభుత్వాలు వస్తుంటాయి. పోతుంటాయి.కానీ మున్సిపాలిటీ వర్కర్ ఎప్పుడూ పని చేయాల్సిందే పని ఒత్తిడి పెంచుతున్నారు. జీతం మాత్రం అంతంత మాత్రమే కాబట్టి ఈ తీరు మార్చుకోకపోతే మీ ప్రభుత్వం ఇప్పుడున్న అధికారి పార్టీ ప్రభుత్వం విఫలం అవుతుందని ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు చెన్నకేశవులు పలమనేరు పట్టణ కార్యదర్శి బుర్ర మంజునాథ్ బాబు గంగవరం సిపిఐ కార్యదర్శి ఏ గుర్రప్ప అంగన్వాడి వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కార్యదర్శి శాంతి, రాధా,వి కోట సెక్టార్ సుజాత,జ్యోతి, సుభాషిని,పద్మ,తదితరులు పాల్గొన్నారు.

వి.కోటలో: మండలంలో సోమవారం కార్మిక దినోత్సవాన్ని అసంఘటిత కార్మికులు ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా వి. కోట మేజర్ పంచా యతీ కార్యాలయంలో సర్పంచ్ లక్ష్మమ్మ ఆధ్వర్యంలో వైకాపా రాష్ట్ర కార్యదర్శి చేతుల మీదుగా పంచాయతీ లో పనిచేసే సఫాయి కార్మికులందరిని పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ అక్మల్ బాష, వార్డు సభ్యులు పంచాయతీ కార్యదర్శి యాదవపతి లు పాల్గొన్నారు. అలాగే మండలం లోని హమాలీ సంఘం సభ్యులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశావర్కర్లు తదితరులు జెండా ఎగురవేశారు.

కల్లూరులో:-పులిచెర్ల మండలం గడ్డం వారి పల్లి పంచాయతీ నల్లగుట్ట దళితవాడలో సోమవారం ఏపీ వ్యవసాయ వృత్తిదారులు యూనియన్ జిల్లా మహిళా కార్యదర్శి పార్వతి ఆధ్వర్యంలోప్రపంచ కార్మిక దినోత్సవంఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కూలీల హక్కు అని ఈ పథకాన్ని పటిష్టంగా నిర్వహించేందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అన్ని చర్యలు చేపట్టాలన్నారు. పంచాయతీలలో పని చేసే కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం పురవీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో: మే ఒకటవ తేదీని పురస్కరించుకుని మేడే దినోత్సవాన్ని సోమ వారం మండల కేంద్రంలో ఏఐటీ యూసీ, పారిశుధ్యకార్మికులు, పాఠశాల ఆయా వర్కర్లు ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా జీడీనెల్లూరు నియో జకవర్గం సీపీఐ కార్యదర్శి మార్కండేయులు మాట్లాడుతూ భారత దేశంలో తోలుత కార్మీక దినోత్సవాన్ని 1923లో మద్రాస్ మెరీనా బీచ్లో జరుపుకోవడం జరిగిందని గుర్తు చేశారు.ఆదానీ, అంబానీలకు జాతీయ సంపదను దారదత్తం చేస్తున్న నరేంద్ర మోడీకి ప్రజలే సరైన గుణపాఠం చెప్పాలని కోరారు. మన భారత దేశాన్ని కంటికి రెప్పల కాపాడుతున్న మిలటరీ వ్యవస్థను ప్రైవేటు పరం చేయడం దారుణమని ఆయన అన్నారు.తడి, పొడి చెత్తలను ఇంటింటికీ వెళ్లి సేకరించి ప్రజల ఆరోగ్యాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ వస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గత 12 నెలలుగా జీత భత్యాలు: లేదన్నారు. అలాగే ఆమ్మపల్లి క్రాస్ వద్ద ఆటోయూనియన్ నాయకురాలు జయకుమారి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు మున్న నరసింహులు, ఇబ్రహీం, రమేష్, చంద్రశేఖర్, నిషాద్, పాతికపద్దకార్మికులు రాజేంద్ర, మునెమ్మ పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నగరిలో : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు సిద్ధం కావాలి - ఏఐటియు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పిలుపు. 137వ మే డే సందర్భంగా నగరిలో ఘనంగా మేడే కార్యక్రమాన్ని కార్మికుల నిర్వహించు కోవడం జరిగింది. ఈ సందర్భంగా నగిరి పట్టణంలోని ఆటో స్టాండ్ మున్సిపాలిటీ కార్యాలయం దగ్గర ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు జండా ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. మున్సిపాల్ నగిరి మున్సిపల్ కార్యాలయం దగ్గర జెండా ఆవిష్కరణ సందర్భంగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి గారు మున్సిపల్ చైర్మన్ నేల మేఘం గారు హాజరై జండా ఆవిష్కరణ చేస్తూ హాజరై జెండావిష్కరణ చేస్తూ కార్మికుల సమస్యలు పరిష్కారానికి నిరంతరం మేము కట్టుబడి ఉంటామని మీ సమస్యలు పరిష్కరి ంచే దానికి ముందు ఉంటామని కార్మికుల అభ్యున్నతికి పాటుపడుతున్న ఏఐటీయూసీ సంఘానికి అభినందనలు తెలిపారు,అనంతరం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ దగ్గర జెండా ఆవిష్కరణ కార్యక్ర మంలో హాస్పిటల్ డాక్టర్ గోపాల్ గారు నర్సింగ్ సూపరెంట్ ముఖ్య అతిథులకు పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు, ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ నాయకులు భాషా వేలన్ మురళి శేఖర్ విజయ్ కుమార్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు సతీష్ ఎల్లమ్మ రాజేంద్ర సుబ్రహ్మ ణ్యం చిను రసు ఆశావర్కర్స్ యూనియన్ నాయకులు రూప పవిత్ర రాజేశ్వరి జ్యోతి ఆటో వర్కర్స్ యూని యన్ నాయకులు ప్రకాష్ మనీ గోవింద్ రెడ్డి బుజ్జి ఏరియా హాస్పిటల్ వర్కర్స్ యూనియన్ నాయకు లు నవమి ఉషా హేమంత్ కుమార్ రాజేష్ పాండు సాయి ప్రశాంతి నందకుమార్ కార్మికులు పాల్గొన్నరు.పట్టణంలోనిఅన్నికూడలి ప్రాంతాలలో ఏఐటీయుసి అరుణ పతాకాలతో అలంకరించారు.

పుంగనూరులో:-పట్టణంలోని భవన నిర్మాణ కార్మికులు మే డే దినోత్సవనీ పురస్కరిం చుకొని సోమవారం రోజున బాగున్నా నిర్మాణ కార్యాలయం ఎదుట కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు పంచుకోవడంతోపాటు పేద కార్మికులకు అన్నదానం నిర్వహించడం జరిగింది అనంతరం తూర్పు మగసాల నుండి ట్రావెల్స్ బంగ్లా వర్కు బళ్లారి డ్రమ్స్ నడుమ నృత్యాలు చేసుకుంటూ కార్మికులంతా స్నేహభావాలను ఒకరికొకరు తెలుపుకుంటూ ర్యాలీగా రావడం జరిగింది ఆ తరువాత ట్రావెల్స్ బంగ్లాలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల నాయకుడు ఏతురు హేమంత్ మాట్లాడుతూ కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్న కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాసే విధంగా నల్ల జీవోలను తేవడం జరిగిందని వీటి వలన మన జీవితాలు రోడ్డుపాలు కావడం జరుగుతుందని కార్మికులంతా ఐక్యమత్యంగా ఈ నల్ల చట్టాలపై ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు అంతేగాక మనకు రావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కకు మళ్ళించి మన కడుపులో కొట్టడం జరుగుతున్నదని మన నిధులు రాబట్టడం కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతమైన ప్రతి కార్మికులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

గంగవరంలో:మండల కేంద్రంలో కార్మిక నాయకులు ఘనంగా నిర్వహించారు. సోమవారం సీ ఐ టీ యూ జండా ఎగురవేసి ప్రపంచ కార్మిక దినోత్సవ గురించి వివరించారు. కార్యక్రమంలో నాయకులు ఓబులురాజు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు.

మంగళం గ్రామంలో మౌలిక వసతులు పై అధికారులు దృష్టి పెట్టాలి: ఎంపీపీ

విశాలాంధ్ర - పుంగనూరు:-మండలంలోని మంగళం పంచాయతీలో మండల ఎంపీపీ భాస్కర్ రెడ్డి సోమవారం రోజున పర్యటించడం జరిగింది గ్రామాల్లో ప్రజలతో మమేకము అవుతూ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఆయన దృష్టికి వచ్చిన సమస్యలను సంబంధిత అధికారులకు తెలియజేసి వెంటనే పరిష్కరించాలని సూచించడం జరిగింది ముఖ్యంగా మౌలిక వసతులైన రోడ్లు కాలువలు వీధిలైట్లు త్రాగునీరు సరఫరా పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధికారులు పాల్గొన్నారు .

అగ్రగోల్డ్ భూముల్లో అక్రమంగా టేకు చెట్లు నరికివేత ఇద్దరిపై కేసు నమోదు

విశాలాంధ్ర - వి. కోట: అగ్రగోల్డ్ భూముల్లో ని సుమారు పది టేకు చెట్లను అక్రమంగా నరికి అమ్మకాలకు పాల్పడుతున్న ఇద్దరిపై కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కొంగాటం పంచాయతీ శివునికుప్పం గ్రామ సమీపంలో సర్వే నంబర్ 6/2 లో రెండు ఎకరాల ఒక సెంటు అలాగే 7/2 లో డెబ్బై నాలుగు సెంట్ల భూమిని గంగప్ప కుమారుడు రామప్ప దగ్గర అగ్రగోల్డ్ సంస్థ దశాబ్ద కాలం క్రితం కొనుగోలు చేసిందని అయితే రెవెన్యూ లెక్కల్లో మాత్రం ఇంకా అగ్రగోల్డ్ సంస్థ పేరు మీదకు మారలేదని స్థానిక వీఆర్వో కథనం. కాగా ఈ భూములలో ఖరీదైన టేకు చెట్లు ఉన్నాయి. ప్రస్తుతం ఈ భూముల ఆలనా పాలనా కరువౌడంతో ఆ భూములకు ఏ మాత్రం సంబంధం లేని చెల్దిగానిపల్లి కి చెందిన రెడ్డిపురుషోత్తం అదే గ్రామానికి చెందిన కార్తీక్ ల మధ్య జరిగిన క్రయవిక్రయాల ఒప్పందం ప్రకారం సోమవారం కార్తీక్ కూలీలను తీసుకెళ్లి సుమారు పది టేకు చెట్లను నరికి కూల్చివేశాడు. ఈ విషయాన్ని గుర్తించిన గ్రామస్తులు అగ్రిగోల్డ్ కు సంబంధించిన భూముల్లో ఎవరో చెట్లు అక్రమంగా నరికి రవాణాకు పాల్పడుతున్నారని అటవీ శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ననియాల సెక్షన్ ఆఫీసర్ బాబుప్రసాద్, స్థానిక వీఆర్వో జనార్దన్ రెడ్డి తో కలసి సంఘటనా స్థలానికి చేరుకొని నరికివేయబడిన పది టేకు చెట్లను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఏపి ఫారెస్ట్ యాక్ట్ 1967 ప్రకారం చెట్లు అమ్మిన రెడ్డిపురుషోత్తం పై అలాగే చెట్లు కొన్న కార్తీక్ పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. కాగా ఇరువురు పరారీలో ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదిలా ఉండగా అగ్రగోల్డ్ భూములు ఆస్తులు ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనంలో ఉండగా ఇంత దర్జాగా చెట్లు అమ్ముకోవడం బహిరంగంగా వాటిని నరికి రవాణా కు పాల్పడుతున్న తీరు పై పలువురు పల రకాలుగా చర్చించుకుంటున్నారు.

మైనర్ అమ్మాయి కిడ్నాప్ కేసులో ముగ్గురు అరెస్ట్

విశాలాంధ్ర-వెదురుకుప్పం: మండలంలోని యనమలమంద గ్రామానికి చెందిన ఓ మైనర్ అమ్మాయిని కిడ్నాప్ చేసిన కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసినట్లు ఎస్సై లోకేష్ సోమవారం చెప్పారు.వివరాలలోకి వెళితే..యనమల మంద గ్రామానికి చెందిన ఓ మైనర్ అమ్మాయిని అదే గ్రామానికి చెందిన బాలాజీ,మునికృష్ణ ఇద్దరు కిడ్నాప్ చేసి అదే ఊరుకి చెందిన తరుణ్ కి అప్పగిస్తారు.అమ్మాయి తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురి పై కిడ్నాప్ ,ఫోక్సో కేసులు నమోదు చేశామన్నారు.మైనర్ బాలికను తల్లిదండ్రులకు అప్పగించినట్లు చెప్పారు.నిందితులను పుత్తూరు కోర్టు లో హాజరుపరచగా న్యాయమూర్తి 15 రోజులు రిమాండ్ విధించినట్లు ఎస్సై చెప్పారు.

భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని భార్య ఆత్మహత్య ప్రయత్నం

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం నందు వైద్యాధికారిగా పనిచేస్తున్న పవన్ కుమార్ మొదటి భార్య సులోచన నిద్ర మాత్రలు మింగడంతో పరిస్థితి విషమించడంతో మదనపల్లి ఆరోగ్య కేంద్రానికి తరలించారు సులోచన ఐసిడిఎస్ కార్యాలయం నందు సూపర్వైజర్ గా పని చేసేవారు ఈ మధ్యకాలంలో భర్త ప్రవర్తన గమనించిన భార్య తన భర్త రెండో పెళ్లి చేసుకున్నాడని తెలుసుకొని ఆత్మహత్య ప్రయత్నం చేశారని బంధువులు అన్నారు చారాల సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రవల్లి కాను పెళ్లి చేసుకున్నాడని తెలిపారు

ఎమ్మెల్యేకి వార్డుల్లోని ప్రజలు బ్రహ్మరథం

పలమనేరు - విశాలాంధ్ర: స్థానిక మున్సిపాలిటీ పరిధిలోని గంటావూరు సచివాలయలోని 5,7 వ వార్డులకు సంబం ధిం చిన గంటావూరు, గంటావూరు బీసీ కాలనీ, ఇందిరమ్మ కాలనీల నందు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా మీ గడప వద్దకే మీ ఎమ్మెల్యే వెంకటే గౌడ జడ్పీ చైర్మన్ శ్రీనివాసులు గారితో కలిసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 1522 గృహాలను సందర్శించడం జరిగింది.ప్రతి ఇంటి వద్దకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన ప్రయోజనాలు లబ్ధిని గురించి అడిగి తెలుసుకున్నారు స్థానికంగా సమస్యలను అడిగి తెలు సుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగింది. జగనన్న నాయకత్వం పట్ల ప్రజల్లో మరింత నమ్మకం పెరిగింద న్నారు. సంక్షేమ కార్యక్రమాలకు తోడు సచివాలయ వ్యవస్థ పనితీరు బాగుందని ప్రజలు చెబుతున్నారు.రానున్న ఎన్నికల్లో వైయస్ఆర్ సీపీ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటామున్సిపల్ చైర్ పర్సన్ పవిత్ర మురళీకృష్ణ, టౌన్ కన్వీనర్ ఎస్ కే జాఫర్, ఏఎంసీ చైర్మన్ హేమంత్ కుమార్ రెడ్డి,కౌన్సిలర్ మండి సుధా,హేమంత్,బిఆర్సి కుమార్,శ్యామ్, మున్నా, కోదండరామయ్య,హైదర్,రహీం ఖాన్,నాగరాజ్, శ్యామ్ సుందర్ రాజ్, రవి, సింగల్ విండో అధ్యక్షులు రఘునాథ్,గంగమ్మ గుడి చైర్మన్ నరేష్‌పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి వైశాఖ మాస ఏకాదశ పూజలు

విశాలాంధ్ర -పులిచెర్ల- కల్లూరు:- పులిచెర్ల మండలంలోని దేవళంపేట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో సోమవారం స్వామివారిని ప్రత్యేక పుష్పాలతో అలంకరణ చేసి వైశాఖ మాసం ఏకాదశి పూజలు వేడుకగా నిర్వహించారు. మహా మంగళహారతితో ఆలయంలో ఉదయం స్వామివారికి అభిషేకాలు ,అర్చనలు ,ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ ప్రధాన అర్చకులు అనంత కుమార ఆచార్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్ట్

విశాలాంధ్ర - పెద్దపంజాణి : పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసి నట్లు ఏ ఎస్సై చంద్రబాబు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన వివరాల మేరకు మండలంలోని చలమంగళం గ్రామ సమీపంలో సోమవారం సాయంత్రం చింత చెట్టు వద్ద పేకాట ఆడుతున్నారని సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 11 వేల నూరు రూపాయలు,52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది వెంకటేష్, హెడ్ కానిస్టేబుల్ లీలామోహన్, జయచంద్ర గురు, పాల్గొన్నారు.

ఎర్ర జెండాలతో రెపరెపలాడిన తిరుపతి నగరం

ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి పిలుపు

విశాలాంధ్ర - తిరుపతి: మేడే కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పీ.హరినాథ్‌రెడ్డి తిరుపతి రుయా హాస్పిటల్ , ఎంఆర్‌పల్లి సర్కిల్ ఆటో స్టాండ్, వాల్మీకి ట్యాక్సీ స్టాండ్ , శ్రీనివాస కళ్యాణం మండపాల వద్ద ఉన్న వీధి విక్రయదారుల ఫ్రూట్స్ బండ్లు వద్ద ఏర్పాటుచేసిన పది కిలోల కేక్ ని కట్ చేశారు, తిరుపతి జిల్లా కార్యాలయం వద్ద ఏఐటిసి జెండాను ఎగురవేశారు . సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.రామానాయుడు ఓటేరు పేరూరు బండ చెర్లో పల్లి తదితర ప్రాంతాల్లో ఎగురవేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి వి.మురళి ఏవి బర్డన్ కాలనీ శ్రీనివాస ఆటోస్టాండ్ మెకానికల్ స్టాండ్ చేపల మార్కెట్ తదితరచోట్ల ఎగురవేశారు ,ఏఐటియుసి జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ వీధి విక్రయ దారుల సంఘం ఆధ్వర్యంలో గెస్ట్‌లైన్‌డేస్ బొంతలమ్మ దేవాలయం వద్ద , రుయా హాస్పిటల్‌లో అంబులెన్స్, టాక్సీ ,ఆటో స్టాండ్‌ల వద్ద ఎగురవేశారు . మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గిరినాయుడు మెడికల్ కాలేజ్ ఆవరణలోఎగురవేశారు. మెటర్నరీ హాస్పిటల్ , భూదేవి రోడ్లో ఉన్న ఆటో స్టాండ్‌లలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య మేడే జెండాలను ఎగురవే శారు. సిపిఐ నగర కార్యదర్శి జల్లా విశ్వనాథ్ అన్నమయ్య సర్కిల్ హమాలీ యూనియన్ మినీ గూడ్స్ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి కే.శివారెడ్డి ఈఎస్ఐ హాస్పి టల్ లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే కుమార్ రెడ్డి మున్సిపల్ కార్యాలయం ఏపీ ఎస్పీడీసీఎల్ కార్యాలయం వద్ద ఎగురవేశారు మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా మార్ఫ్‌నగర్‌లో వేశారు . ఏఐటీయూసీ నగర కార్యదర్శి ఎన్ డి రవి కేవై రాజా ఎం.శివ హమాలీ యూనియన్ ఆటో యూనియన్ ఆధ్వర్య ంలో ఏర్పాటు చేసిన చోట ఎగురవేశారు వీధి విక్రయదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ శివకుమార్ బైరాగి పట్టెడ ఆర్చి వద్ద ఎగురవేశారు , మధ్యాహ్నం 12 గంటలకు ఎంఆర్ పల్లి ఆర్చి వద్ద భవన నిర్మాణ కార్మిక సం ఘం జిల్లా కార్యదర్శి ఎన్ శ్రీరాములు , శెట్టి పల్లి రవి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణతో పాటు అన్నదాన కార్యక్ర మాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి ప్రారంభించారు. రేణిగుంట అన్నయ్య నగర్ ప్రాంతంలో హమాలీ వర్కర్స్ యూని యన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి.రవి నాయకత్వంలో నూత నంగా హమాలీ యూనియన్ ఏర్పాటు చేసి దిమ్మిగట్టి జెండా ఆవిష్కరణ చేయడం తో పాటు హమాలీ కార్యాలయాన్ని పి.హరినాథ్ రెడ్డి ప్రారంభించారు. తిరుపతి నగరంలో స్థానిక పాత మున్సిపల్ కార్యాల యం వద్ద నుండి నాలుగుకాళ్ళ మండ పం వరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.

తిరుపతిలో : కార్మిక హక్కులకు భంగం కలిగించే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి హరినాద్ రెడ్డి పిలుపునిచ్చారు సోమవారం తిరుపతి నగరంలో 137 వ మేడే దినోత్సవ సందర్భంగా ఆయన పలుచోట్ల జెండాలను ఎగురవేసి మాట్లాడుతూ 1923 అంటే 100 సంవత్సరాల క్రితమే ఈ దేశంలో మేడే జెండాను ఎగురవేసిన మొట్టమొదటి నాయకుడు సింగారవేలిటి ఆర్ నో గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు 1886 మే నెలలో అమెరికా చికాగో నగరంలో జరిగిన లక్షలాది మంది కార్మికుల ర్యాలీలో ఏడు మంది ప్రాణాలు రక్త తరవున ఎనిమిది గంటల పని కోసం జరిగిన పోరాటంలో అమరులయ్యారని వారి స్ఫూర్తితో నేడు దేశంలో జరుగుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఉద్యమించాలన్నారు దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు జరుగుతున్న నేటి బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాశి నియంతృత్వ విధానాలతో కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని విమర్శించారు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదే శానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి కార్మిక వర్గానికి అనేక హక్కులు కల్పించి ఇచ్చిన నేటి పాలకులు ఆ రాజ్యాంగానికి విరు ద్ధంగా పాలన చేయడం అత్యంత దుర్మార్గమన్నారు దేశంలో ఉన్న సంపద మొత్తం నూటికి ఒక శాతం ఉన్న ప్రజల చేతుల్లో ఉందని 73% సంపద మొత్తాన్ని ప్రజల పరం చేయడా నికి ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు పనిచేస్తున్న ఉద్యోగులకు కనీసం 10వ తేదీ కూడా జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వ పాలసీలు ఉన్నాయని అయితే ఎంపీ ఎమ్మెల్యేలకు మాత్రం ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వడం అత్యంత బాధాకర మన్నారు. దేశంలో రాజ్యాధికారం కోసం కత్తులు చూసుకున్న పార్టీల సైతం అధికా రంలోకి రావడానికి ఒక్కటవుతున్నారు. అందుకే కార్మిక హక్కులు కాపాడుకోవడానికి అన్ని రకాల కార్మికులను సంఘాలను ఏకం చేయాల్సినటువంటి తరుణం ఆసన్నమైందని ఈ 137వ మేడే స్ఫూర్తితో ఐక్య పోరాటాల ద్వారా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపే దిశగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు . ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ రామానాయుడు,జిల్లా కార్యదర్శి పి.మురళి , జిల్లా కార్యవర్గ సభ్యులు చిన్నం పెంచలయ్య,జే.విశ్వనాథ్ ,ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ , కె కుమార్ రెడ్డి, ఎన్‌డి.రవి , మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి బి నదియా,సిహెచ్‌శివకు మార్,మహీంద్రా, పద్మనాభరెడ్డి,అర్.బలరాం , డీ.రామచంద్రయ్య, కె .వైరాజా,ఎన్.శివా , తదితర ప్రజా సంఘాల నాయుకులు పాల్గొన్నారు.

ఆటో మెకానిక్ వర్కర్స్ యూనియన్ నూతన బోర్డు ఆవిష్కరించిన సిపిఐ జిల్లా కార్యదర్శి

తిరుపతి : మే డే సందర్భంగా స్థానిక బోత్ హాస్పిటల్ వద్ద ఆటో మెకానిక్ వర్కర్స్ యూనియన్ నూతన బోర్డు ఆవిష్కరించడా నికి సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు అనం తరం కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ 137వ మే డే సందర్భంగా మీరం దరూ ఏఐటియుసి. అనుబంధ సంఘంగా ఏర్పడి తిరుపతిలో ఆటోలకు మరమ్మత్తులు చేసే పెయింటర్లు . ఎలక్ట్రీషన్. లైనర్స్. మెకానిక్. తదితర పనులు చేసే మీ అందరికీ ప్రభుత్వం గతంలో ఆటోనగర్ చెడ్లకు స్థలాలు కేటాయించిన మాదిరిగానే . ఇప్పుడు ఆటో మెకానిక్ లందరికీ షెడ్లలకు స్థలాలు ఏర్పా టు చేసి షెడ్ల నిర్మించుకోవడానికి బ్యాంకుల ద్వారా రుణాలు ప్రభుత్వమే మంజూరు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు. సీ.నిరంజన్ కుమార్ .మహేంద్ర . లక్ష్మీనారాయణ. పాండు.రవి .ముత్తు. సురేష్. తదితరులు పాల్గొన్నారు

గూడూరులో : కేంద్ర ప్రభుత్వం కార్మిక హక్కులను హరించాలని చూస్తే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్ ప్రభాకర్ అన్నారు. సీపీఐ, ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐఎస్ ఎఫ్, ముఠా వర్కర్స్, మున్సిపల్ వర్కర్స్ యూని యన్, ఇన్సాఫ్ నాయకులు కలిసి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిం చారు. నియోజకవర్గ కార్యదర్శి జి.శశికుమార్, నగర కార్యదర్శి ఎస్కే కాలేషా, సీవీఆర్. కుమార్, ఏ ఐటియుసి నియోజకవర్గ కార్యదర్శి ఎంబేటి చంద్రయ్య, చిల్లకూరు మండల కార్యదర్శి రమేష్, మస్తాన య్య, ఏఐవైఎఫ్ నాయకులు చల్లా వెంకటేశ్వర్లు, బాలాజీ, షేక్. గౌస్ బాయ్, మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు మురళి, ఏఐటీయూసీ నాయకులు రాఘవులు, యాకోబు, శ్రీను, రఘురా మయ్య, సీతా భాస్కర్, చైతన్య, లక్ష్మణ్, జగదీష్, షేక్ జమాలుల్లా తదితరులు పాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో : 137 వ ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని తడ మండల సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని తడకండ్రిగ కూడలి, బోడిలింగాల పాడు, తడబజార్ లోని మార్కెట్టు, భవన నిర్మాణ కార్మికుల జెండా, పూడి, కారూరు, కారూరుమిట్ట, రామాపురం తదిత ప్రాంతాల్లో సిపిఐ, ఏఐటీయూసీ పతాకాన్ని ఆవిష్కరించినారు. కార్యక్రమంలో జిల్లా సమితి సభ్యుడు కే. శ్రీనివాసులు, తడ మండల కార్యదర్శి ఓ కుమార్, భవన నిర్మాణ కార్మిక నాయకుడు టీ చెల్లయ్య, హెూటల్ కార్మిక నాయకుడు పి. వెంకటేష్ ,జి .నాగరాజు, యు. భాస్కర్, ఏ .కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

చిల్లకూరులో: నెలబల్లి-రెట్టపల్లి గ్రామంలో సోమవారం సిపిఐ శాఖా కార్యదర్శి చెన్నూరు రఘురామయ్య ఆధ్వర్యంలో 137వ మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. పేద , బడుగు బలహీన వర్గాలకు అండగా ఎర్రజెండా ఎల్లప్పుడూ ఉంటుందని సిపిఐ తిరుపతి జిల్లా కార్యవర్గ సభ్యులు చీపినేటి ప్రభాకర్ ప్రకటించారు. సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వాటిని పరిష్కరిం చేందుకు నిరంతరం రాజీలేని పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మండల సిపిఐ కార్యదర్శి గుండాల రమేష్, సీనియర్ సిపిఐ నాయకులు సీతా భాస్కర్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో : ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను సోమవారం పాకాల పట్టణంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏ ఐ టి యు సి చంద్రగిరి నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రస్తుతం 137వ మే డే ను జరుపుకుంటున్నామని తెలిపారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని హక్కుల సాధన కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహీం , వాసు , అమిదుల్లా ఖాన్, ముషీర్,పురుషోత్తం , శ్రీనివాసులు ,చిన్ని, ఖాదర్, సునీల్, సోము, రాజు తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరిలో: వెంకటగిరి పట్టణంలోని ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆఫీస్ దగ్గర మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్లూరు జాన్ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ కార్మికుల దినోత్సవం గా పిలవబడింది ఈరోజు ఎనిమిది గంటలు కార్మికుల పని చేస్తున్నారంటే ఆరోజు అనేకమంది ప్రాణ త్యాగం చేసిన అమరవీరుల త్యాగఫలమే కార్మికుల తన హక్కుల కోసం నిరంతరం పోరాట బాటలో సాగాలని పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు మాత్రమే అని మన హక్కుల మనం మాత్రమే సాధించుకోవాలి ప్రజాస్వామ్య భారతదేశంలో మనకు స్వాతంత్రం ఉండాలి ప్రతి ఒక్కరూ తన హక్కుల సాధించుకునే ముందుకు నడవాలి అని మే డే దినం పండుగ దినముగా చేసుకుంటున్న ప్రతి కార్మికుడికి మే డే శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని ఆయన మాట్లాడారు కార్యక్రమంలో,. నియోజకవర్గ కార్యదర్శి పల్లిపాటి బాలకృష్ణ ఫలితమే ప్రపంచ కార్మిక దినముగా అవతరించబడిందని దీనిని మేడే అని అంటారని ఆయన మాట్లాడారు .

తిరుపతిలో: మున్సిపల్ కార్పొరేషన్ కార్మికుల మేడే సందర్భంగా యూనియన్ కార్యాలయంలో జెండా ఎగరవేసి సభ నిర్వహించారు. ఈ సభకి యూనియన్ అధ్యక్షులుకామ్రేడ్ తులసింద్ర గారు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏఐటియుసి జిల్లా అధ్యక్షుడు కే కుమార్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం, ఎనిమిది గంటల పని దినం కోసం ,చికాగోలో జరిగిన అత్యున్నత పోరాటం కు 137 సంవత్సరాల అయిందని ఆపోటా స్ఫూర్తి తోనే ప్రపంచం అన్ని దేశాల్లో ఈరోజు 8 గంటల పరిధి విధానం కార్మిక చట్టాలు అమలు జరుగుతున్నాయని తెలియజేశారు .ఈరోజు కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు కోడ్ల కింద కార్ కార్మిక చట్టాలను తీసుకువచ్చిందని. కార్మికులచే మళ్లీ వెట్టిచాకిరి చేయిస్తున్నారని ,దీనికి వ్యతిరేకంగా కార్మిక ఉద్యమం మొత్తం ఐక్యంగా పోరాడి కార్మికుల హక్కులు సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా కామ్రేడ్ తులసింద్ర మాట్లాడుతూ తిరుపతి పట్టణంలో కార్పొరేషన్ ఉద్యోగులు చేసిన పోరా టాల ఫలితంగా అనేక హక్కులు సాధించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభగం నాయకులు శ్రీనివాసరెడ్డి యూనియన్ నాయకులు దొరస్వామి, మదన్ మోహన్, మనోహర్, కేశవులు, గుర్రప్పా, వంశీ కృష్ణ, డిల్లీ బాబు, ఇందు మతి, అరుణ, హేమ పాల్గొన్నారు. ఈ మే డే సందర్భంగా నగరంలోని 23 డివిజన్లలో మున్సిపల్ కార్మికులు ఎర్రజెండా ఎగరవేసి మేడే సందర్భంగా కార్మిక హక్కుల కోసం ప్రతిజ్ఞ వునారు.

పుత్తూరు టౌన్‌లో: నగిరి నియోజకవర్గంలోని మే డే కార్యక్రమం సందర్భంగా విజయపురం మండలంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుజాత అధ్యక్షతన జెండా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య మాట్లాడుతూ అనేక పోరాటాలు చేసి కార్మికుల సాధించుకున్న హక్కులను కాలరాస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మేడే స్ఫూర్తితో పోరాడాలని ఏ.ఐ.టి.యు.సి.జిల్లా కార్యదర్శి కోదండయ్య పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటిసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అంగన్వాడి వర్కర్స్ యూనియన్ వర్కింగ్ జిల్లా ప్రెసిడెంట్ సుజాతగ్రీన్‌అంబాసిడర్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు యేసు పాదం చెంచు రామయ్య రవి సుధాకర ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు లక్ష్మి సలీనా షి బా కార్మికులు తదితరులు పాల్గొన్నారు

పుత్తూరు టౌన్‌లో: పుత్తూరు పట్టణ ప్రాంతంలోని ఎఐటియుసి వారు ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఏఐటియుసి తిరుపతి జిల్లా గౌరవ అధ్యక్షులు జయ రామచంద్రయ్య పాల్గొని మాట్లా డుతూ ప్రపంచాన్ని బతికించడానికి సూర్య చంద్రులు కార్మి కుల్లా పనిచేస్తుంటే, ప్రపంచాన్ని నడిపించడానికి కోట్లాది మంది కార్మికులు సూర్యచంద్రుల్లా రాత్రింబవళ్లు కష్టపడుతున్నారు. ఆ కష్టానికి ఫలితాన్ని ఆశించడం ప్రతి ఒక్కరి హక్కు ఒకప్పుడు మాత్రం అది నేరం. ఎవరైనా ప్రశ్నిస్తే విప్లవకారుడన్న ముద్ర వేసి జైల్లో తోసే వారు 19వ శతాబ్దం చివరి వరకూ పరిస్థితులు అలానే కొనసాగాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డి.మహేష్ నాయకులు గోపి, రవి ,రమేష్ ,సెల్వ రాజా చారి,కృష్ణారెడ్డి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు గణేష్, విజయ్, కుమార్ మనీ ,అంకయ్య, యాకోబ్,వీధి విక్కరయదారుల పుత్తూరు పట్టణ అధ్యక్షులు నజీర్తదితర కార్మికులుపాల్గొన్నారు.

సూళ్లూరుపేటలో:.. ప్రపంచంలో శ్రమజీవుల శ్రమను దోచుకున్న దోపిడీ వర్గానికి వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో చిందించిన రక్తం సాక్షిగా ప్రపంచ వ్యాప్తంగా మే ఒకటో తారీఖున అంతర్జాతీయ కార్మిక దినోత్సవంగా జరుపుకుంటున్నామని అనుచబడ్డ గొంతు కల ప్రతిఘటన దోపిడీ వర్గానికి సమ్మెట పోటులా తగులుతుందని పలువురు వ్యక్తులు అభిప్రాయ పడ్డారు మేడేను పురస్కరించుకొని సూళ్లూరుపేటలోని వివిధ ఆటో స్టాండ్లు బస్టాండ్ కూడలి హెూలీ క్రాస్ సర్కిల్ మార్కెట్ సర్కిల్ వై జంక్షన్ తదితర ప్రాంతాలలో ఏఐటీయుసి పతాకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ సెక్రెటరీ ఇలాప నాగేంద్రబాబు, అధ్యక్షులు రమణయ్య,నియోజకవర్గం కార్యదర్శి తేరే సూర్య, నియోజకవర్గ కార్యదర్శి మోదుగుల వినోద్, గుణశేఖర్, మహిళా సంఘం జిల్లా అధ్యక్షులు చెంచమ్మ, ఏఐఎస్ ఎఫ్ కార్యదర్శిసూర్య ఏఐవైఎఫ్ కార్యదర్శి వినోద్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఆనంద్ బాబు, సహాయ కార్యదర్శి బాలు పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీ, ఖాసీం భాయ్, వెంకట కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

యర్రవారిపాళ్యంలో : యర్రావారిపాలెం మండలం కేంద్రంలో సిపిఐ, ఏఐటీయుసి, అంగన్వాడి యూనియన్, దళిత డప్పు కళాకారులు సంఘం ,ఏఐటీయుసి ఆటో యూని యన్,సీపీఐ రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు మే డే ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం జరిగింది. మేడే జెండాను స్థానిక ఎస్సై గారు ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రంలో తిరుపతి జిల్లా అంగన్వాడీ జిల్లా కార్యదర్శి ధనాసి నాగరా జమ్మ, దళిత డప్పు కళాకారుల సంఘం చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి పాటూరు రెడ్డప్ప, అంగన్వాడీ టీచర్స్ సుజాత ,నాగరాణి, బి రెడ్డమ్మ ,సావిత్రి ,నందిని ,లక్ష్మి ,రమాదేవి, రేవతి, చంద్రకళ ,నాగరాణి, నసీబు ,మరియు టీచర్స్ ఆయాలు దళిత డప్పు కళాకారుల సంఘం మండల కమిటీ సభ్యులు ఎం సుబ్బయ్య ,బుజ్జయ్య ,చిన్నబ్బ, డి సురేంద్ర, కే సిద్ధరామయ్య ,డి సుబ్రమణ్యం, సి సుబ్రహ్మణ్యం మరియు సభ్యులు రైతు సంఘం మండల కమిటీ కార్యదర్శి జి.నాగేశ్వర అధ్యక్షులు ఎస్ ఇస్మాయిల్ మరియు అంబేద్కర్ కాలనీ సంఘ అధ్యక్షులు కే అంజయ్య టీ మణి పాల్గొనడం జరిగినది.

బుచ్చినాయుడు కండ్రిగలో:- ప్రపంచ కార్మికుల దినోత్సవ సందర్భంగా మండల కేంద్రంలో సోమవారం మే డే ని పురస్కరించుకొని ఏఐటీయూసీ కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది.కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కత్తిరవి సీపీఐ మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య, సిపిఐ నాయకులు కృష్ణయ్య. దాసు .చుక్క లింగం. శీను .సుబ్రహ్మణ్యం. వెంకటయ్య . రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర
తిరుపతి జిల్లా

అసంఘటిత కార్మికులకు

సమగ్ర చట్టం తీసుకు రావాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి. హరినాథ్ రెడ్డి

విశాలాంధ్ర - రేణిగుంట : అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం తీసుకురావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హరినాథ్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రపంచ కార్మికుల దినోత్సవం 137వ మే డే ను పురస్కరించుకుని రేణిగుంట లోని అన్నా నగర్ ప్రాంతంలో హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్.డి. రవి నాయకత్వంలో నూతనంగా హమాలీ యూనియన్ ఏర్పాటు చేసి దిమ్మిగట్టి జెండా ఆవిష్కరణ చేయడం తో పాటు హమాలీ కార్యాలయాన్ని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.హరినాథ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పి.హరినాథ్ రెడ్డి మాట్లాడుతూ కార్మిక హక్కులకు భంగం కలిగించే ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా కార్మికులంతా ఐక్యంగా పోరాడాలని అన్నారు. 1923 అంటే 100 సంవత్సరాల క్రితమే ఈ దేశంలో మేడే జెండాను ఎగురవేసిన మొట్టమొదటి నాయకుడు సింగారవేలి చెట్టియార్ ను గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. 1886 మే నెలలో అమెరికా చికాగో నగరంలో జరిగిన లక్షలాదిమంది కార్మికుల ర్యాలీలో ఏడు మంది ప్రాణాలు విడిచారు. వీరు ఎనిమిది గంటల పని కోసం జరిగిన పోరాటంలో అమరులయ్యారని, వారి స్ఫూర్తితో నేడు దేశంలో జరుగుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసిస్తూ ఉద్యమించాలన్నారు. దేశానికి స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన కూడా, నేటి బిజెపి మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాశి నియంతృత్వ విధానాలతో కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబే ద్కర్ భారత రాజ్యాంగాన్ని రాసి కార్మిక వర్గానికి అనేక హక్కులు కల్పించి ఇచ్చిన నేటి పాలకులు ఆ రాజ్యాంగానికి విరుద్ధంగా పాలన చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. దేశంలో ఉన్న సంపద మొత్తం నూటికి ఒక శాతం ఉన్న ప్రజల చేతుల్లో ఉందని 73% సంపద మొత్తాన్ని ప్రజల పరం చేయడానికి ప్రజలంతా పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. పనిచేస్తున్న ఉద్యోగులకు కనీసం 10వ తేదీ కూడా జీతాలు ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వ పాలసీలు ఉన్నాయని, అయితే ఎంపీ ఎమ్మెల్యేలకు మాత్రం ఒకటవ తారీఖున జీతాలు ఇవ్వడం అత్యంత బాధాకరమన్నారు. దేశంలో రాజ్యాధికారం కోసం కత్తులు దూసుకున్న పార్టీలు సైతం అధికారంలోకి రావడానికి ఒక్కటవుతున్నారు. అందుకే కార్మిక హక్కులు కాపాడుకోవడానికి అన్ని రకాల కార్మికులను సంఘాలను ఏకం చేయాల్సినటువంటి తరుణం ఆసన్నమైందని, ఈ 137వ మే డే స్ఫూర్తి తో ఐక్య పోరాటాల ద్వారా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వాన్ని రాష్ట్రంలో ఉన్న వైసిపి ప్రభుత్వాన్ని గద్దె దింపే దిశగా పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె రాధాకృష్ణ , ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్నం పెంచలయ్య , హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ డి.రవి , బాబు , మురళి , నాగరాజు , సెంథిల్ , రమణ , సుబ్రమణ్యం , తదితరులు పాల్గొన్నారు.

మీడియా మిత్రులకు మేడే శుభాకాంక్షలు

- ఏఐటీయుసి జెండాను ఎగరవేసి మేడే సంబరాలను ప్రారంభించిన తిరుచానూరు గ్రామపంచాయతీ సర్పంచ్ కె రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర - తిరుపతి : ఉదయం 7 గంటల నుండి ఆటో కార్మికులు టాటా ఏసీ(మినీ ట్రాన్స్ పోర్ట్)కార్మికులు, జీపు ఓనర్స్ కం డ్రైవర్స్ కార్మికులు, వీధి వర్తక వ్యాపారులు, భవన నిర్మాణ కార్మికులు,హమాలి కార్మికులు, పంచాయతీ కార్మికులు. ఆయా కూడలిలో తోరణాలతో- జెండాలతో అలంకరణ ఏఐటీయూసీ జెండాలు ఎగరవేయడం బాణాసంచా పేల్చి కార్మికులు ఆలింగనాలు చేసుకోవడం. చలివేంద్రాలు ప్రారంభం.. అన్నదాన కార్యక్రమాలు. ప్రతిజ్ఞలతో మే డే శుభాకాం క్షలు.. పలు కార్యక్రమాలతో మే డే శుభాకాంక్షలు తిరుచానూరులో కార్మిక గర్జన ఘనంగా నిర్వహిం చడం జరిగిందిఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు తిరుచానూరులో 11 కేంద్రాలలో మేడే జెండాలను ఎగురవేస్తూ కార్మికులకు మేడే శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ పోలీస్ స్టేషన్ ఎదురుగా గల శ్రీ పద్మావతి ఆటో వెల్ఫేర్ అసోసియేషన్ ఆటో కార్మికుల స్టాండ్ ను మొదటగా ప్రారంభించారు,, అక్కడి నుండి ప్రారంభమై పంచాయతీ ఆఫీస్ వద్ద మరియు ఏటీఎం స్టాండ్ వద్ద తరువాత టీటీడీ నాలుగవ గేటు వద్ద మరియు జీప్ కార్మికుల స్టాండ్ వద్ద బైపాస్ సర్కిల్లో హమాలీ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వీధి వర్తక వ్యాపారస్తులు. వారి వారి సెంటర్స్ లో జెండాలను ఎగరవేసుకొని మేడే సందర్భంగా మజ్జిగ పంపిణీ అన్నదాన కార్యక్రమాలు కార్మిక హక్కులు కాపాడు కుంటామంటూ ప్రతిజ్ఞలు చేసుకుంటూ, నినాదాలతో తిరుచానూరు దద్దరిల్లింది తిరుచానూరు సర్పంచ్ రామచంద్రారెడ్డి చంద్రగిరి నియోజకవర్గ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి ఎంపీటీసీ యోగానంద రెడ్డి వార్డు సభ్యులు మునేంద్ర మరియు కార్మిక నాయకులు ర్యాలీగా ప్రారం భమై 11 సెంటర్లలో జెండాలు ఎగరవేసుకుంటూ చివరగా టిటిడి అన్నదాన సత్రం వద్ద ముగిసింది తరువాత పాడి పేట పెట్రోల్ బంకు వద్ద కాయంపేట వద్ద వివిధ కాలనీలలో పేదల నివసిస్తున్న ఏరియాల్లో జెండాలు ఆవిష్కరించుకుంటూ కార్మికులకు శుభాకాంక్షలు తెలియజేసు కుంటూ మేడే ర్యాలీ సాగింది ఈ కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, బ్రాహ్మణ పట్టు ఎంపీటీసీ యోగానంద రెడ్డి. ముండ్లపూడి సర్పంచ్ సూరి. పాడి పేట గ్రామపంచాయతీ సర్పంచ్ ధనముని రెడ్డి, తిరుచానూరు వార్డు సభ్యులు మునీంద్ర రాయల్ .మరియు కొంతమంది ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు అలాగే కార్మిక నాయకులు షణ్ముగం వెంకటేష్, ఏలుమలై రెడ్డి. రమేష్ ,బాలు, రమేష్ ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఆటో యూనియన్ నాయకులు దామినేడు శ్రీనివాసులు .వీధి వర్తక వ్యాపారుల సంఘం నాయకులు ఏఐటియుసి తిరుచానూరు కార్యదర్శి శ్రీనివాసులు. లక్ష్మీ శివశంకర్ .వెంకటేష్. సిహెచ్ రమణ. నరసింహ. చిరంజీవి. జ్యోతి. రత్నయ్య. రమేష్. మణి. మాతయ్య .రమేష్. పలణి రెడ్డి, ప్రవీణ. బాలు. గణి. నరసింహులు. నాగరాజు. మనీ. లక్ష్మి పెద్దపరెడ్డి. మరియు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు .

ఎమ్మెల్యే గారూ...! ఏం అభివృద్ధి చేశారో చెప్పండి :బొజ్జల బృందమ్మ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదనరెడ్డి నాలుగేళ్ల పాలనలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని దివంగత మంత్రి బొజ్జల గోపాల కృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ నిలదీశారు. శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద సోమవారం తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బొజ్జల బృందమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. కేక కట్ చేసి కార్మికులకు మే డే శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ... తెలుగుదేశం పార్టీ కార్మికుల పక్షపాతి అన్నారు. టీడీపీ హయాం లోనే కార్మికులకు న్యాయం జరిగిందన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తన భర్త బొజ్జల గోపాలకృష్ణారెడ్డి శాసనసభ్యులుగా ఉన్న సమయంలో పేదలకు ఎంతో సేవ చేశారన్నారు. వందలాది కుటుంబాలకు పక్కా గృహాలు నిర్మించి ఇచ్చారన్నారు. శ్రీకాళహస్తి పట్టణ శివారులో సుమారు ఆరువేల కుటుంబాల వారికి టిడ్కో ద్వారా ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో పక్కా గృహాలు నిర్మించి ఇచ్చిన ఘనత కూడా బొజ్జల గోపాలకృష్ణారెడ్డికే దక్కిందన్నారు. శ్రీకాళహస్తిలో జరిగిన అభివృద్ధి అంతా తన భర్త బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిందేనని ఆమె చెప్పారు. అయితే ప్రస్తుత ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి మాత్రం టీడీపీ హయాంలో అభివృద్ధి జరగలేదని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం పేదల ఆకలి తీర్చడానికి ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లు మూసివేయించి పేద కార్మికుల ఆకలి తీరకుండా చేసింది వైసీపీ కాదా అని బొజ్జల బృందమ్మ ప్రశ్నించారు. శ్రీకాళహస్తిలో బియ్యపు మధుసూదనరెడ్డి ఎంతో మంది పేదల కడుపు కొట్టారని ఆమె ఆరోపించారు. ఈ విషయం ప్రజలకు అందరికీ తెలుసన్నారు. శ్రీకాళహస్తి అభివృ ద్ధిలో బొజ్జల కుటుంబం కీలక పాత్ర పోషించిదని తాను ధైర్యంగా చెప్పగలనని బొజ్జల బృందమ్మ చెప్పారు. బియ్యపు మధుసూదనరెడ్డి అనవసర ఆరోపణలు, విమర్శలు చేయడం ఇకనైనా మానుకోవాలని బొజ్జల బృందమ్మ హితవు పలికారు. లేదంటే రాబోయే కాలంలో బియ్యపు మధుకు ప్రజలే తగు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.